విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 09 మార్చి 2025 8 పేజీలు

ఆదేశాలు సరే... అమలుకు చోటేదీ...?

అందని ద్రాక్షగా సాగర్ జలం

విశాలాంధ్ర, విస్సన్నపేట : రాష్ట్రంలోని మెట్ట ప్రాంత త్రాగునీరు, ఆరుతడి పంటల సాగుకు మన రాష్ట్ర వాటాగా పాలేరు రిజర్వాయర్ నుంచి అందాల్సిన జలం అందని ద్రాక్షగా మారుతోంది. రెండు రాష్ట్రాల మధ్య నీటి వాటాను కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబి) తేల్చి చెప్పి, మన రాష్ట్రానికి ఎంత జలం అందించాలనే ఆదేశాలు ఉన్నప్పటికీ, వీటి అమలుకు ఆస్కారం దక్కని దుస్థితి నెలకొంది. ఇవ్వాల్సిన నీటి వాటాను విడుదల చేయటంలో జాప్యం, తప్పనిసరి పరిస్థితుల్లో విడుదలకు నోచుకున్నా, అరకొరగా కొద్దిరోజులు వచ్చి ఆగిపోవటం జరుగుతూనే ఉంది. రైతుల ఒత్తిడితో ప్రజాప్రతినిధులు కొంత ప్రయత్నాలు చేసినా, మనకు దక్కాల్సిన నీటిని సాధించటంలో విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఏడాది డిసెంబరు మొదటివారంలో మన రాష్ట్రంలోని మూడవజోన్ పరిధిలో మిగతా 2 లో ...

మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రతి మహిళ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 7

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : ఆదివారం సా. : 6:24
సహరీ : సోమవారం ఉ. : 5:02

స్వేచ్ఛ బిక్ష కాదు... హక్కు

- మహిళా సాధికారత దిశగా పోరాటాలు వేగవంతం చేయాలి
- మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల

విశాలాంధ్ర-మంగళగిరి : మహిళలకు గౌరవప్రదంగా జీవించే హక్కు ఒకరిచ్చే బిక్ష కాదు... ఇది మన హక్కు అని అంతేకాక మహిళలకు రక్షణగా ఎన్ని చట్టాలు ఉన్నా అవి నిరుపయోగంగానే ఉంటున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళ సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సీపీఐ కార్యాలయం వద్ద మిగతా 2 లో ...

రేపటి ధర్నాను జయప్రదం చేయాలి

రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి - 7లో...

ఆశయ సాధనకు పోరాడాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ

విశాలాంధ్ర-విజయవాడ: సమాజంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు మహిళలు సమైక్యంగా పోరాడాలని ఏఐటీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె లలితమ్మ పిలుపునిచ్చారు. శనివారం ఇబ్రహీంపట్నంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు జెండాను ఆవిష్కరించి శుభాకంక్షులు తెలిపారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ మిగతా 2 లో ...

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యత కల్పించి మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట సీపీఐ కార్యాలయంలో శనివారం మహిళా సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమైక్య కార్యదర్శి ఎస్ దేవి ఆధ్వర్యంలో సమైక్య సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మిగతా 2 లో ...

జిల్లా సమగ్రాభివృద్ధికి నారీ శక్తి కీలకం

- పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర ముఖ్యం
- ప్రతి మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాను అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి దిశగా నడిపించటంలో నారీశక్తి కీలకమని, పేదరిక నిర్మూలనలోనూ మహిళల పాత్ర చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఐజీఎం స్టేడియం నుంచి బెంజ్‌సర్కిల్ వరకు సుమారు 2వేల మందితో పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం 3కే రన్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిగతా 2 లో ...

అందుబాటులోకి మూడు వంతెనలు

ప్రారంభించిన కేంద్ర మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అరండల్ పేట, డొంక రోడ్ లోని ఆధునీకరించిన మూడు వంతెనల పునర్నిర్మాణం తరువాత ప్రజల రాకపోకలకు వీలుగా కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. శనివారం మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, శాసన సభ్యులు మహమ్మద్ నజీర్, గళ్ళ మాధవి, నగరపాలక సంస్థ కమీషనర్ పులి శ్రీనివాసులతో కలసి ఆధునీకరించిన మూడు వంతెనల బ్రిడ్జ్ ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైల్వే ట్రాక్ ఎక్స్‌టెన్సన్ పనుల నిమిత్తం గుంటూరు మూడు వంతెనల మీదుగా 25 నవంబర్ 2024 నుండి రాకపోకలు నిలిపివేయటం జరిగిందని, పునర్నిర్మాణం తరువాత మార్చి 8వ తేదీ నుండి మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాలు సరే...అమలుకు చోటేదీ...?

కొనసాగుతున్న తిరువూరు, నూజివీడు, మైలవరం, నందిగామ, గన్నవరం, దెందులూరు నియోజకవర్గాలకు నీటిని అందించే దిశగా కేఆర్ఎంబీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది ఏప్రియల్ 15వ తేదీ వరకు నిరాటంకంగా నీరందించాలనే ఆదేశాలు కూడా జారీ చేశారు. పాలేరు రిజర్వాయర్ నుంచి మాత్రం ఈ ఏడాది జనవరి వరకు నీరు విడుదలకు నోచుకోలేదు. రాష్ట్ర సరిహద్దులోని 102.కి.మీ.(నూతిపాడు) రెగ్యులేటర్ వద్దకు కనీసం రెండు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే మినహా చివరి ప్రాంతం వరకు నీటిని అందించేందుకు అవకాశం లేదనే విషయం తెలిసినా, తొలిరోజుల్లో వెయ్యి క్యూసెక్కులకు లోపుగానే ఇక్కడకు నీరు చేరుకుంది. ఈ నీరు 117.కి.మీ.(రామచంద్రపురం రెగ్యులేటర్) వద్దకు వచ్చే సరికి 500 క్యూసెక్కులుగా ఉండగా, ఇటు మైలవరం, అటు నూజివీడు, జమలాపురం, వేంపాడు తదితర ఏ కాలువకూ సరిపడిన స్థాయిలో నీరందించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో వారబందీ విధానాలు ఏర్పాటు చేసి, ఒక్కొక్క ప్రాంతానికి వారంరోజుల చొప్పున వంతుల వారీగా నీటినందించాల్సి వచ్చింది. ఈ ఏడాది జనవరిలో మన రాష్ట్ర నీటిసంఘాల ప్రతినిధులు ఒకవైపు కేఆర్ఎంబీ అధికారులు, మరోవైపు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపగా, మరికొంత నీటి సామర్థ్యాన్ని పెంచినా, కొద్దిరోజులకే నీరు ఆగిపోయింది. మన వాటాగా విడుదల చేయాల్సిన 48 టీఎంసీల నీటిలో అధికారులు చూపిన లెక్కల ప్రకారమే మనకు ఇంకా 30 టీఎంసీల నీరు పంపిణీ చేయాల్సి ఉండగా, ఇవి మనకు తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందనేది వేచి చూడాల్సి ఉంది.

స్వేచ్ఛ బిక్ష కాదు... హక్కు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సమైక్య జెండాను రాష్ట్ర మహిళా సమైక్య నాయకురాలు సుజాత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సమైక్య మంగళగిరి పట్టణ అధ్యక్షురాలు చిన్ని శివకుమారి అధ్యక్షత వహించారు. అతిథి విమల మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో మహిళలపై దాడులు, మానభంగాలు, దౌర్జన్యాలు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని శిక్షించడంలో విఫలమవుతున్నారని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా మహిళలకు మాత్రం స్వాతంత్రం రాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి పిలుపుమేరకు విద్యా, వైద్యం, ఉపాధి, భద్రత, మహిళా సంక్షేమం, సాధికారత మొదలగు అంశాలపై నినాదాలు ఇస్తూ ప్రపంచ దేశాలలో మహిళా అభివృద్ధి కోసం కృషి చేసేలా ఐక్యరాజ్యసమితి చేస్తుందని ఆమె అన్నారు. భారతదేశంలో మహిళలకు భద్రత పూర్తిగా కరువైందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన అవి ఆచరణకు నోచుకోలేదన్నారు. మహిళ సంక్షేమం, సమానత్వం, సాధికారతల కోసం చిత్తశుద్ధితో ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య విజయవాడ నగర కార్యదర్శి దుర్గాంబ మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు నిత్యం ఎక్కడో ఒకచోట మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి పూట మహిళలు ఒంటరిగా తిరిగినప్పుడే స్వాతంత్రం వచ్చినట్లుగా గాంధీ చెప్పిన ఇప్పటికీ ఆ పరిస్థితులు ఏర్పడలేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మద్యపానం నివారించాలని, మహిళకు భద్రత, రక్షణ కల్పించాలన్నారు. సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని కుటుంబం పట్ల అత్యంత బాధ్యతగా మెలిగేది స్త్రీయేనని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, చిన్ని విజయలక్ష్మి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సమైక్య నాయకురాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

ముఖ్యఅతిథిగా పాల్గొన్న మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ మహిళ పట్ల వివక్షత చూపకుండా మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని 33శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులను నేరాలను అరికట్టాలని సూచించారు. మహిళలపై దాడులు జరిగితే ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్ కాసా రాంబాబు మహిళా సమైక్య నాయకురాలు కావేరి, జ్యోతి, కాళిక, ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వైదని వెంకట్, ఎస్.కె చిన్న జాను సైదా, చాందిని, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

ఆశయ సాధనకు పోరాడాలి

మహిళలు ఎదుర్కొంటున్న నాటి దుర్భర పరిస్థితులను పరిష్కరించుకునేందుకు వీధుల్లోకి వచ్చి పోరాటాలు చేశారని, నాడు పోరాట ఫలితమే మహిళ దినోత్సవంగా ప్రకటించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవాధ్యక్షురాలు మంజుల, జిల్లా మహిళా సమాఖ్య నాయకులు నాగేంద్రమ్మ, గేదమ్మ, లక్ష్మి, నాగమణి, సరస్వతి, తిరుపతమ్మ, జైనా వసంత, పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి నారీ శక్తి కీలకం

ముఖ్య అతిథిలుగా కలెక్టర్, సీపీ రాజశేఖరబాబు, డీసీపీలు గౌతమిషాలి, కేజీవీ సరిత, తిరుమలేశ్వరరెడ్డి, ఏబీటీఎస్ ఉదయరాణి, కృష్ణమూర్తి నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ మహిళా కళాశాల విద్యార్థుల డప్పు కళా ప్రదర్శన, చిన్నారుల స్కేటింగ్, మహిళా పోలీస్(డ్రోన్ పైలెట్స్) డ్రోన్ షోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల సాకారానికి మహిళల పాత్ర చాలా ముఖ్యమన్నారు. పీ4 ద్వారా పేదరిక నిర్మూలనకూ మహిళల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రతి ఇంట్లో ఓ పారిశ్రామికవేత్త ఉండాలనేది మన నినాదమని, ఆ పారిశ్రామికవేత్త మహిళే కావాలని పేర్కొన్నారు. సీపీ మాట్లాడుతూ వారం రోజులుగా జరుగుతున్న కార్యక్రమాలు మహిళా శక్తికి నిదర్శనమని, వివిధ ప్రభుత్వ శాఖల్లో పండగలా మహిళా దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయన్నారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఔన్నత్యాన్ని గుర్తించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని ప్రగతి పథంలో నడిపిస్తూ గౌరవం కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ మహిళల భద్రతకు నిరంతరం కృషి చేసేందుకు శక్తి అనే ఓ మొబైల్ అప్లికేషన్‌ను ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. గౌతమిషాలి మాట్లాడుతూ చదువు, ఉద్యోగం ఇలా ఎందులోనైనా అందరూ సమానమేనని, ప్రతి ఒక్కరూ ఎదుటివారితో గౌరవంగా మెలగాలన్నారు. మహిళలు విద్యతో పాటు పెయింటింగ్, రీడింగ్ వంటి అలవాట్లకు కూడా చేరువ కావాలన్నారు. సరిత మాట్లాడుతూ లింగ సమానత్వానికి వేగవంతమైన కార్యాచరణ ఉందని ఇందుకు కమిషనరేట్ నిదర్శనమన్నారు. భద్రతే లక్ష్యంగా పోలీస్ కమిషనరేట్ భిన్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్టేడియం వద్ద నుంచి నిర్వహించిన ర్యాలీని కలెక్టర్, సీపీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బెంజ్‌సర్కిల్ వద్ద మహిళా పోలీసుల డ్రోన్ షోను తిలకించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా.సుహాసిని, వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందుబాటులోకి మూడు వంతెనలు

రాకపోకలను లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో మూడు వంతెనలపై రెండు రైల్వే లైన్లు ఉండేవని రైళ్ల రాకపోకలకు, నాలుగు లైన్లు వేసేందుకు ఆధునీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. పాత బ్రిడ్జ్ వున్న సమయంలో వర్షాకాలం వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోటం జరిగేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా కాలువల నిర్మాణం మున్సిపల్ అధికారులు చేపట్టినందున ఆ పరిస్థితి ఉండదని భావిస్తున్నానన్నారు. ఈ నిర్మాణానికి 5.5 కోట్లు ఖర్చు చేయటం జరిగిందన్నారు. నగరంలో ప్లాస్టిక్ వ్యర్థాల వలన అనేక సమస్యలు తలెత్తుతున్నాయని నగర కమీషనర్ ఆధ్వర్యంలో పటిష్ఠ చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఫ్లై ఓవర్ పనుల నిర్మాణానికి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు మూడు వంతెనల బ్రిడ్జ్ ఆధునికరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ట్రాఫిక్ కష్టాల నుండి నగర ప్రజలు బయటపడేందుకు ఆక్రమణలు తొలిగిస్తున్నామని అన్ని వర్గాల వారు సహకరించాలన్నారు. కమీషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గుంటూరు నగరాన్ని ఒక కార్పొరేట్ నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. ట్రాఫిక్ డైవర్షన్ కోసం ఆక్రమణలు తొలగిస్తున్నామని ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే డీఆర్ఎం రామకృష్ణ, ఏపి టెక్నాలజి సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, ఎన్డీఏ కూటమి నాయకులు, నగరపాలక సంస్థ సిబ్బంది, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సెవెన్ హిల్స్‌లో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని సీతారాంపురం శ్రీ సెవెన్ హిల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. శనివారం పాఠశాల యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థుల తల్లులను పాఠశాలకు ఆహ్వానించి వారికి పలు పోటీలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి షణత్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మహిళా దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరించారు. సాంప్రదాయ వస్త్రధారణ, పాటల పోటీ, అంత్యాక్షరి, ఆటల పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రామచంద్ర మిషన్‌కు చెందిన ప్రశిక్షకులు యు.రమ, జి.సాయి కుమారి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి, మహిళలకు చక్కని సందేశాన్ని అందజేశారు. అనంతరం విజేతలకు బహుమతులు ఇచ్చారు. న్యాయ నిర్ణేతలను ప్రధానోపాధ్యాయులు రామకృష్ణా రావు ఘనంగా సత్కరించారు.

రాయ్‌నగర్ సొసైటీ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం గన్నవరం రాయి సొసైటీ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి కి.పంచాయతీ సర్పంచికి ఎండిఓ కి వినతిపత్రం అందజేసిన సొసైటీ అధ్యక్షులు, ఎస్టీయూ మాజీ నాయకుల అధ్యక్షులు.పెద్దు వెంకటరత్నం కార్యదర్శి కంభంపాటి వెంకటేశ్వరరావు అందజేశారు. రాయ్ నగర సొసైటీ లోనే డ్రైనేజీలు పూడిక తీయాలని అలాగే స్పీడ్ బ్రేకర్లు వేయాలని పంచాయతీ రోడ్డు పరిశుద్ధి పనివాళ్ళతో శుభ్రంచేయాలి పంచాయతీ కార్యాలయంలో నుండి రాయ నగర్ సొసైటీ వరకు నిర్మిస్తున్న డ్రైనేజీ సొసైటీ నుండి వచ్చే డ్రైనేజీ మూసి వేయటం వల్ల సొసైటీలో డ్రైనేజీలు నీళ్లు నిలిచి దుర్వాసనతో పెద్దదల్లుతున్నాయని అన్నారు వెంటనే రాయ్ నగర్ లో నుండి స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉన్న ఎండిపోయిన చెట్టును తొలగించి రాయ్ నగర్ సొసైటీలో రోడ్డు ప్రక్కల ఉన్న బట్టి కొట్లు తొలగించాలని పంచాయతీ వారు చర్యలు తీసుకోవాలని సొసైటీ కార్యవర్గ సభ్యులు విన్నవించారు.

డీసీపీ సరితకు గోకర్ణేశ్వరరావు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-విజయవాడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డీసీపీ కేజీవీ సరితను శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ నిజాంపట్నం గోకర్ణేశ్వరరావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి పట్టు శాలువాతో ఘనంగా సత్కరించారు.

మహిళలపై పెరుగుతున్న లైంగిక దాడులు

ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలి : రావూరి సూయిజ్

విశాలాంధ్ర-విజయవాడ: సమాజంలో రోజురోజుకు మహిళలు పట్ల లైంగిక దాడులు ఎక్కువవుతున్నాయని మార్పు సంస్థ ఛైర్మన్ రావూరి సూయిజ్ అన్నారు. మోంట్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ విజయవాడ ఆధ్వర్యంలో శనివారం గుణదల ఆదర్శ్ కాలనీలో గృహ కార్మికుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ యూనియన్ సభ్యులు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ చేసే పనిలో ఏదైనా సమస్య వచ్చినా మహిళల అభివృద్ధి కోసం పనిచేస్తున్న మహిళా కమిషన్‌కు నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. యంఎస్ఐ సిటీ కోఆర్డినేటర్ లోలిత టోపో మాట్లాడుతూ తమ సంస్థ చాలా సంవత్సరాలుగా గృహ కార్మికుల చట్టాల కోసం పనిచేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా పలు చట్టాలపై అవగాహన కల్పించారు. గృహ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, పడుతున్న కష్టానికి ప్రభుత్వం ద్వారా ఫలితం పొందాలి అంటూ, గృహ కార్మికుల చేత స్లోగన్ ర్యాలీ నిర్వహించారు. ఫీల్డ్ కోఆర్డినేటర్స్ అన్నపూర్ణ, లక్ష్మి ప్రియ, సిస్టర్ అంజన మరియు జ్యోత్స్నా రాణి లు పాల్గొన్నారు.

విశ్వభారతిలో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలాజీ, విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణలు ముఖ్య అతిథిలుగా పాల్గొని సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన హ్యాండ్ మేడ్ రోబో, చంద్రయాన్ 3 నమూనాలు అహూతులను అలరించాయి. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు విశ్వభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి డైరెక్టర్ మంజుల, ప్రిన్సిపల్ పద్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏపై వీఆర్వో దాడి

విశాలాంధ్ర-విస్సన్నపేట : రెవిన్యూ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న గ్రామ సహాయకునిపై గ్రామ రెవిన్యూ అధికారి దాడికి పాల్పడిన విషయం శనివారం వెలుగుచూసింది. కలగర గ్రామానికి వీఆర్యేగా పనిచేస్తున్న కన్నా భాస్కరరావుకు అధికారులు శుక్రవారం రాత్రి కార్యాలయ కాపలాదారుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. రాత్రి సుమారు 10గంటల సమయంలో మద్యం సేవించి కార్యాలయానికి వచ్చిన కొర్లమండ వీఆర్వో పాండురంగారావు తనపట్ల దురుసుగా వ్యవహరించి, కార్యాలయ తాళాలు తీసుకెళ్లారని బాధితుడు భాస్కరరావు వాపోయారు. ఈ విషయాన్ని శనివారం ఉదయం తిరిగి కార్యాలయానికి వచ్చిన ఆయనను ప్రశ్నించగా, తనపై దాడికి పాల్పడినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ఇదే రీతిలో రాత్రి సమయంలో కార్యాలయానికి వచ్చి, కార్యాలయానికి చెందిన డోర్ కర్టెన్లను తీసుకెళ్లారని, మరుసటిరోజు ప్రశ్నిస్తే వాటిలో ఒకటి మాత్రమే తిరిగి ఇచ్చినట్లు ఆయన వివరించారు. జరిగిన ఘటనను తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణికి ఫిర్యాదు చేసి, న్యాయం కోరినట్లు ఆయన వివరించారు.

రైల్ కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక గుడివాడ మందపాడు - చౌదరిపేట రైల్వేగేట్ సమీపంలో గుర్తు తెలియాని వ్యక్తి రైల్ నుండి జారి పడి మృతి చెందనట్లు రైల్వే ఎస్.ఐ ఎం.షరీఫ్ శనివారం తెలిపారు. గుర్తు తెలియాని వ్యక్తి వయసు సుమారు 40-45స॥ ఉంటుందని, గుర్తు తెలియని రైలు బండి నుండి జారిపడి బలమైన గాయములు అయి గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు గుడివాడ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని తన ప్రకటనలో తెలిపారు.

సుబాబుల్ ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి

విశాలాంధ్ర-నందిగామ:- 10 సంవత్సరాల బాలుడు ప్రమాదవశాత్తు మరణించడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అనుముకున్న సంఘటన నందిగామ మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో శనివారం జరిగింది పోలీసుల అందించిన సమాచారం మేరకు నందిగామ మండల పరిధిలోని తక్కెళ్ళపాడు హరిజనవాడ కు చెందిన నకిరికంటి జోగేంద్ర(10)రెండో శనివారం కావడంతో పాఠశాలకు సెలవు ప్రకటించారు తల్లిదండ్రులు వారి పనుల్లో వారు నిమగ్నమై ఉండగా బాలుడు ఆడుకుంటూ రోడ్డు పైకి వచ్చాడు అదే సమయంలో అటుగా వస్తున్న సుబాబుల్ ట్రాక్టర్ బాలునికి తగలడంతో బాలుడు అక్కడ కక్కడే మృతి చెందాడు ట్రాక్టర్ వెనుక భాగం ట్రక్కు టైర్ల కింద బాలుడు పడటంతో సంఘటన స్థలంలోనే బాలుడు మృతి చెందాడు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ అభిమన్యు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

ఉత్తమ మహిళా వైద్యాధికారిణిగా డాక్టర్ శృతి

విశాలాంధ్ర-గంపలగూడెం : ఎన్టీఆర్ జిల్లా ఉత్తమ మహిళా వైద్యాధికారిణిగా గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ వి.శృతిని కలెక్టర్ జి లక్ష్మీ షా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసి ప్రశంస పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గమే రాజమార్గం

విశాలాంధ్ర-బంటుమిల్లి : - ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన రాజీని లోక్ అదాలత్‌తో చూసుకోవటం రాజమార్గమని బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మరియు మండల న్యాయ సేవాసాధికార కమిటీ చైర్మన్ ఎం భాస్కర రావు అన్నారు.శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎం భాస్కరరావు మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా రాజీ పడ్డదగ్గ కేసులను కక్షిదారులు రాజీ చేసుకుని వారి విలువైన సొమ్ము సమయం ఆదా చేసుకోవచ్చు అని అన్నారు. అలాగే ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీ అయ్యి పరిష్కరించబడిన కేసులు అవార్డు పొందడం ద్వారా పైకోర్టులకు వెళ్లే వెసులుబాటు ఉండదన్నారు. దీంతో గ్రామాల్లో సామరస్యంగా కేసులు పరిష్కరించుకోవడంతోపాటు శాంతియుత వాతావరణం నెలకొల్పుకోవచ్చు అన్నారు.

శ్రీబాలాత్రిపుర సుందరిదేవి సన్నిధిలో డీజీపీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి లోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంను డిజిపి ఎన్. బాలసుబ్రమణ్యం శుక్రవారం రాత్రి (మంగళగిరి) సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పెనుమూడి సతీష్ కుమార్ శర్మగోత్రనామాలతో పూజలు చేసి ఆశీస్సులు అందజేశారు. ఆయన ఏ విధమైన హంగు ఆర్భాటం లేకుండా కేవలంగన్మెన్తోకలిసి దేవాలయానికి విచ్చేశారు. ఈసందర్భంగా పాలక మండలి ఉపాధ్యక్షుడు పసుమర్తి నారాయణమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేషవస్త్రాలుఅందజేశారు, అలాగే గ్రామ రెండవ వార్డ్ సభ్యుడైనకావూరి పూర్ణచంద్రశర్మపూలమాలతో అంగవస్త్రంతో సత్కరించి ఆశుస్సులందిచారు. ఈ సమయంలో మహిళలు లలిత పారాయణ చేస్తుండగా ఆయన కూడా ట్యాబ్ ద్వారా చూస్తూపఠించటం విశేషం!.అనంతరం ఆయన శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠాన్ని సందర్శించారు. అలాగేశ్రీసిద్ధేంద్రియోగి విగ్రహాన్ని తిలకించి ఆయన జీవిత విశేషాలను, అలాగే నిష్ణాతులైన కళాకారుల జీవిత విశేషాలను తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. కళాకారులను గురించికళాపీఠంఅసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, శ్రీ బాలా త్రిపుర సుందరి గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు ఫణి కుమార్ వివరించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : చైర్‌పర్సన్

విశాలాంధ్ర-పెడన: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్ చైర్పర్సన్ కటకం నాగ కుమారి అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో కృష్ణా యువజన సంక్షేమ సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ నాగకుమారి మాట్లాడుతూ మహిళ చైతన్యం మీదే మహిళా సంక్షేమంఆధారపడి ఉందన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ కాళ్లపై తాము నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిఎంసి భోగేశ్వర రావు, సీవో వెంకటేశ్వరరావు,కృష్ణా యువజన సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ పి. అర్చన, ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ కిరణ్ కుమార్, ప్రాజెక్టు మేనేజర్ డివి ప్రశాంతి, డ్వాక్రా ఆర్పీలు, డ్వాక్రా గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

ప్రాథమిక వైద్యశాలలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఏ కొండూరు మండలంలోని స్థానిక ప్రాథమిక వైద్యశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించినట్లు ప్రాథమిక వైద్యశాల సూపర్ వైజర్ బాలమురళీకృష్ణ తెలిపారు. ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు హాస్పిటల్స్ సిబ్బందితో లెమన్ అండ్ స్పూన్ మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించి సిబ్బందికి బహుమతులు ప్రధానం తోపాటు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ దివ్య పద్మావతి ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జెడ్పిహెచ్ఎస్ లో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : విజయవాడ రూరల్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జక్కంపూడి నందు మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న కేర్ టు యాక్షన్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ బండి జ్యోతి కి పాఠశాల మహిళా ఉపాధ్యాయులందరూ కలిసి ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవం జరుపుకున్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ కొండలరావు మహిళా పోలీస్ సిబ్బంది కళ్యాణి,దేవి, కావ్య, తిరుపతమ్మతో పాటు హోంగార్డ్ మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి చీరలు పంపిణీ చేశారు. వారి అంకితభావానికి, ధైర్యసాహసాలకు ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ మహిళా పోలీసులు పోలీస్ శాఖలో కీలక భూమిక పోషిస్తూ, సమాజంలో శాంతి, భద్రల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఇంటి, ఉద్యోగ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, సమాజానికి గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజనరేంద్ర, పద్మరావు, సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన దోమల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో యుద్ధ ప్రాతిపదికన దోమల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ బయాలజిస్టు సూర్యకుమార్ తెలిపారు. నగర ప్రజలు దోమ కాటువల్ల అనారోగ్యం బారిన పడకుండా కమిషనర్ ఆదేశాల మేరకు దోమల నివారణకు శనివారం వీఎంసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. బుడమేరు కాలువలో ట్రక్సర్ మిషిన్ సహాయంతో గుర్రపుడెక్క తొలిగించటంతో పాటు మలేరియా సిబ్బంది బోటు ద్వారా బందరు కాలువలో వ్యర్థాలను తొలిగించారు.

రైల్వేస్టేషన్‌లో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని ఒక వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజా అరవింద్‌నాథ్ శనివారం తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం రైల్వేస్టేషన్‌లోని తూర్పు ఎంట్రన్స్ ప్రధాన ద్వారం వద్ద సుమారు 35 నుండి 40 సం.ల గుర్తు తెలియన వ్యక్తి మృతి చెందినట్లు తమకు సమాచారం అందిందన్నారు. మృతుడు ఎత్తు 5.4 తో నలుపు రంగుతో సన్నగా ఉన్నాడు. శరీరంపై నలపుపై లైట్ బ్లూ చెక్స్ ఉన్న ఆరంజ్ రంగు టీషర్టు, గ్రీన్,బ్లూ కలర్ గళ్ళ లుంగీ ధరించి ఉన్నాడు. అనారోగ్యంతో మృతి చెంది నట్లు అనుమానిస్తున్నామన్నారు. వివరాలు తెలిసినట్లయితే రైల్వే పోలీస్ స్టేషన్‌లో గాని 9441469287, 9440627544లో సంప్రదించాలని కోరారు.

ప్రకటన

నా క్లయింటు ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, చుట్టుగుంట, బి.ఎన్.ఆర్.నగర్, 2వ లైన్, డోరు నెం. 32-15/1-40 కాపురస్తులు **దువ్వు అప్పారావు గారి భార్య దువ్వు పోలవతి గారికి మరియు పేర్ల సుబ్రహ్మణ్యం గారి భార్య పేర్ల వెంకట లక్షి గారలకు** చెందిన జాయింటు షెడ్యూలు ఆస్తికి చెందిన లింక్ డాక్యుమెంట్లు ఒరిజినల్ అనగా 1) జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసు, విజయవాడ, **దస్తావేజు నెం. 851/2017, తేది 18-1-2017** మరియు 2) విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు, విజయవాడ. **దస్తావేజు నెం. 1590/1982, తేదీ 28-2-1982లు** నా క్లయింట్ ఆమె యింటి నుండి యస్.ఆర్.ఆర్. కాలేజీ దగ్గర ఫోటోస్టాట్ తీయించుకొనుటకు వెళ్ళగా దస్తావేజులు గల సంచి పోయినది. కనుక ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు దస్తావేజులు ఎవ్వరికైననూ దొరికినచో నాకుగాని నా క్లయింటుకు గాని అప్పచెప్పవలెను. అంతేగాని సదరు దస్తావేజుల రీత్యా జరిగే ఎటువంటి లావాదేవీలు, అన్యాక్రాంతములు నా క్లయింటును గాని షెడ్యూలు ఆస్తిని గాని ఏ విధముగానైననూ బైండ్ చేయజాలవనిన్నీ మరియు నా క్లయింట్ చట్టరీత్యా తీసుకొనబోయే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యత వహించవలసియుంటుందని ముందుగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

లోగడ కృష్ణాజిల్లా, ప్రస్తుతము యన్.టి.ఆర్ జిల్లా, నున్న సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన అంబాపురం గ్రామం తాలూకు ఆర్.యస్. నెం. 79/1, ప్లాటు నెం.55రు, దాఖలా ఉత్తరం వైపునుండి చ.గ. 167-0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: **తూర్పు:** అ. 33లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** దాశరాజు ఆదిలక్ష్మి, పంద్రాజు వెంకటేశ్వరరావు గారల ఆస్తి, **పడమర:** వాసిమళ్ళ శాంతకుమారి గారి ఆస్తి, **ఉత్తరం:**ఉప్పలపాటి హనుమంతరాజు వగైరాల ఆస్తి.

కొల్లు కృష్ణ కిషోర్ కుమార్, బి.ఎస్.సి. బి.ఎల్.
న్యాయవాది, నోటరీ గాంధీనగర్,
విజయవాడ-3,
సెల్ : 9849183148, 8919630195
విజయవాడ, తేది : 08-03-2025

భారతీయ స్టేట్‌బ్యాంక్

సీతారామపురం బ్రాంచి, ఏలూరురోడ్డు , విజయవాడ, యన్.టి.ఆర్.జిల్లా, సెల్:9949473178

బకాయిదారుల బంగారు నగలు బహిరంగ వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులు మా బ్యాంకులో బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి గడువు తీరిననూ నోటీసులు పంపిననూ ఋణము తీర్చనందువలన ది.15-03-2025 శనివారం సాయంత్రం 4 గం॥లకు బ్యాంకు అవరణలో వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలం పాటలో పాల్గొనదలచినవారు ది. 15-03-2025 శనివారం సా॥ 4 గం॥ల లోపు రూ. 10,000/- ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చును. వేలం తేది మార్చుటకు గానీ, నిలుపుదల చేయటకు గాని, రద్దు చేయుటకు గాని, బ్యాంక్ మేనేజర్ గారికి సర్వాధికారము కలదు. వేలం తరువాత ఇంకనూ బాకీ తీరనియెడల ఈ క్రింది తెలుపబడిన వారిపై కోర్టు ద్వారా చర్యతీసుకొనబడును.

క్ర.సం.	ఖాతా నెంబరు	ఖాతాదరుని పేరు / చిరునామా	స్థూల బరువు గ్రాములలో
			గ్రాస్
1	42498634391	శ్రీమతి కొత్త లక్ష్మి తులసి, మాచవరం, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా	18.50
2	42635447285	శ్రీమతి కొత్త లక్ష్మి తులసి, మాచవరం, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా	26.00

తేది : 08-03-2025
ప్రదేశం : సీతారామపురం

సం/- **బ్రాంచి మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
సీతారామపురం బ్రాంచి, సెల్: 9949473178

ప్రోత్సాహం ఉంటే మహిళలకు ఆకాశమే హద్దు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మహిళలకు సరైన ప్రోత్సాహం అందిస్తే ఆకాశమే హద్దుగా దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ఎన్జీజీవో హోంలో శనివారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా మహిళా ఉద్యోగులు వివిధ క్రీడాంశాలలో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. కార్యాలయాలలో ఎన్నో ఒత్తిళ్ల మధ్య బాధ్యతలు నిర్వర్తించే మహిళలకు ఇటువంటి పోటీలు మానసికంగా కొత్త శక్తిని అందిస్తాయన్నారు. పురుషులతో సమానంగా మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు అవుతుందన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఎంపీ కేశినేని చిన్ని సతీమణి కేశినేని జానకి లక్ష్మి మాట్లాడుతూ మహిళల విజయాలను తలచుకొని నిర్వహించుకోవడానికి ఒక రోజు ప్రత్యేకంగా ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి మహిళ గౌరవాన్ని, సురక్షితమైన వాతావరణాన్ని పొందే సమాజాన్ని నిర్మించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు సర్వే కమిషనర్ ఎస్.కె షరీన్ బేగం మాట్లాడుతూ కోసం లింగ వివక్షత రూపుమాపడం కోసం మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని మహిళలు ఉన్నత స్థాయికి చేరాలన్నారు. ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కె.వి. శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యల అంశంలో ప్రభుత్వం వేగంగా స్పందించి వారి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా దినోత్సవానికి ముందు వరుసగా మూడు రోజులు మహిళా ఉద్యోగులకు వివిధ అంశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎన్ జీ ఈ ఎఫ్ మహిళా కమిటీ కన్వీనర్ ఎం. రాజలక్ష్మి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి. జానకి, రాష్ట్ర కార్యదర్శి బి. తులసి రత్నం, రాష్ట్ర మహిళా విభాగం నాయకులు లలితాంబ, శాంతిశ్రీ, శివలీల, విజయ శ్రీ, మల్లీశ్వరి, సురేఖ, సరస్వతి తదితరులతోపాటు క్యాపిటల్ సిటీ బ్రాంచ్ అమరావతి మహిళా నాయకులు పాల్గొన్నారు.

మహిళలే దేశానికి వెన్నుముక

విశాలాంధ్ర-మచిలీపట్నం : మహిళల ఎదుగుదల దేశ ప్రగతికి సోపానాలని, అన్ని రంగాల్లో ముందుండాలని మెడికల్ కాలేజీ సూపరిండెంట్ డాక్టర్ ఆశాలత అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా హ్యూమనిటీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మచిలీపట్నం రోటరీ క్లబ్ హాల్ నందు వేడుకలు సంస్థ అధ్యక్షురాలు నూర్జహాన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. 18 మంది మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హ్యూమానిటీ ఫౌండేషన్ సభ్యులు అజమతు న్నిసా, నాగూర్ హుస్సేన్, ఖాజా బిలాల్, రియాజ్ హుస్సేన్, పలువురు మహిళలు, రోటరీ సభ్యులు, వార్డ్ ఇంచార్జి ఫణి కుమార్, టీడీపీ నాయకులు, పి. పద్మజ, వసంత కుమారి, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలం కలగర పంచాయతీ శివారు రామచంద్రపురంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు. గ్రామసర్పంచి దేశిరెడ్డి రమ, శ్రీనివాసరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

స్వామిత్వ సర్వేపై శిక్షణ శిబిరం.

విశాలాంధ్ర-కంచికచర్ల: నందిగామ డివిజన్లోని జగ్గయ్యపేట వత్సవాయి చంద్రర్లపాడు పెనుగంచిప్రోలు వీరులపాడు కంచికచర్ల నందిగామ మండలంలోని సచివాలయ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులు మరియు విస్తరణ అధికారులకు స్వామిత్వ సర్వే పై ఒకరోజు శిక్షణ తరగతులు లో భాగంగా శిక్షణ తరగతులను కంచికచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయము నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ లోని విస్తరణాధికారులు మరియు సర్వే డిపార్ట్మెంట్ వారు, ఈవోపీఆర్డీ బి శ్రీనివాసరావు కంచికచర్ల, ఏసుబాబు చంద్రర్లపాడు, పద్మజ్యోతి నందిగామ, సుబ్బారావు పెనుగంచిప్రోలు, పద్మావతి జగ్గయ్యపేట, వెంకటస్వామి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే తదితరులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధితోనే సమాజ పురోగమనం

విశాలాంధ్ర-చల్లపల్లి : అభివృద్ధితోనే సమాజం పురోగమనం సాధిస్తుందని వక్తలు పేర్కొన్నారు. చల్లపల్లి మండలం వక్కలగడ్డలోని శ్రీ కమల నెహ్రు మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించే రోజుగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం అని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని హితవు పలికారు. కమలా నెహ్రు మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. హనుమానుల రాణి కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లూరి ఉమా, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగిని గూడూరు భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి, హేమలత, ప్రసన్న, గుత్తికొండ విజయలక్ష్మి, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ లు ప్రసంగించగా పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణావిశ్వవిద్యాయం పరిధిలోని మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు విశేష సేవలందిస్తున్న ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త,ఎంటొమాలజీ మరియు ప్రోగ్రామ్ సమన్వయకర్త, డాక్టర్ డి సుధారాణి, పేద విద్యార్థులకు అన్నివిధాలచేయూతనిస్తూ ఉన్నతులుగాతీర్చిదిద్దుతున్న ఇమ్మానియేల్ మిషన్ హై స్కూల్ కరస్పాండెంట్, లైఫ్ గివర్స్ సొసైటీకోశాధికారిణి వేమూరిఅమ్మినిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం ఆ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్ మాధవి అధ్యక్షతన జరగగా మహిళా అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలతోనే సమాజంలో మార్పు : ఎలిజబెత్ రాణి

విశాలాంధ్ర-గన్నవరం : వైసీపీ నియోజకవర్గం మహిళ కమిటీ ఆధ్వర్యంలో గన్నవరం జడ్పీటీసీ కార్యాలయంలో అంత్రజాతీయ మహిళ దినోత్సవం మహిళ సంఘం జిల్లా కార్యదర్శి సురెడ్డి మాణిమ్మ అధ్యక్షతన జరిగిన సభలో గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ పైన మహిళలు ప్రశ్నించే చైతన్యం అలవర్చుకోవాలని పిలుపు నిచ్చారు. అప్పుడు మాత్రమే మహిళల మీద దాడులు హత్యలు, అత్యాచారాలు, తగ్గుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమం లో గన్నవరం మండల వైస్ ఎంపీపీ సాతులూరి నాగ రాజా కుమారి,జయ క్రియేషన్ జూటు ఇండ్రాస్ట్రి చైర్మన్ అన్నవరపు జయ లక్ష్మి,వార్డ్ మెంబర్లు రత్నమాల,దుర్గ,విద్యా కమిటీ చైర్మన్ రాపాక సుకన్య, వి పద్మ, ఈద పద్మ, రజిని,నాగమణి, తదితర మహిళ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-వత్సవాయి : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు... ఈ సందర్భంగా మండల ఎంపీపీ కొలుసు రమాదేవి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్య వైద్య ఆరోగ్య రెవెన్యూ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

అత్యధిక కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-కూచిపూడి : ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ పదాలతో అత్యధిక కేసులు పరిష్కారం లభించాయి. న్యాయమూర్తి పి రాజన్ ఉదయ్ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ లోక్ అదాలత్.ద్వారా రాజీ పడదగినకేసులు, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు మరియు అన్ని రకాల సివిల్ కేసులు కలిపి 346 కేసులవరకుసమస్యల పరిష్కారం లభించినట్లు న్యాయస్థానవర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో పిపి తాండవ కృష్ణ, న్యాయస్థానం పర్యవేక్షకులు నిరంజన్ ఘంటసాల, చల్లపల్లి ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్ లకు సత్కారం

విశాలాంధ్ర-గన్నవరం : ఆత్కూరు పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే మహిళా సిబ్బంది సేవలు కొనియాడుతూ, ఎస్సై చావా సురేష్ ,సిబ్బంది వారిని దుశ్శాలువా, పూలమాలలు, పుష్పగుచ్చాలతో సన్మానించి సత్కరించారు.

శ్రీశేషాచల శ్రీనివాస స్వామి 12వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-గంపలగూడెం : పెనుగొలను సమీపంలోని మెట్టగుట్ట లోని శ్రీ శేషాచల శ్రీనివాసస్వామి దేవస్థానంలో శనివారం ధ్వజస్తంభం ప్రతిష్ఠ మరియు,12వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసస్వామి వారిశాంతి కల్యాణం మేళ తాళాల నడుమ కన్నులపండువగా జరిగింది. కళ్యాణ క్రతువు ప్రధానార్చకులు శ్యాంసుందర శ్రీనివాసాచార్యులు, యోగానందాచార్యులు వైభవంగా నిర్వహించారు. భక్తులకు భీమవరంకు చెందిన మాదల. వెంకటేశ్వరరావు, బేబీ దంపతులు అన్నదానం నిర్వహించారు. దేవస్థానంకమిటీ సభ్యులు కె.నాగేశ్వరరావు, ఎన్.శ్రీనివాసరావు, ఎన్.నారాయణరావు, పి. శివవరప్రసాద్, ఎం.నరసింహామూర్తి, పి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణకు బుట్టల పంపిణీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా పమిడిముక్కల గ్రామంలో ప్రతి ఇంటి లోని చెత్త సేకరణ కు బుట్టలు పంపిణీ చేసినట్లు కార్యదర్శి ఎస్.రమేష్ శనివారం తెలిపారు. గ్రామంలో తడి, పొడి చెత్త సేకరణ నిమిత్తం ఇంటికి రెండు బుట్టలు పంపిణీ చేసినట్లు వాటిని ఉపయోగించుకోవాలి తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి : మేయర్ భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, తల్లితండ్రులు ఆడ, మగ బేధంలేకుండా తమ పిల్లలను సమానంగా పెంచితే మహిళలు మరింత ముందడుగు వేస్తారని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని అసోసియేషన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా కార్మికుల సన్మాన కార్యక్రమంలో మేయర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు మహిళలు అన్నిరంగాల్లో ముందుంటున్నప్పటికీ అభద్రతాభావం నెలకొనే ఉందన్నారు. మేయర్ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ టిడిపి ఫ్లోర్ లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి, ఎస్ఈ పి.సత్యకుమారి, ఈఈ సామ్రాజ్యం, నగరపాలక సంస్థ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ రజియా షబీన, మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, చలం పాల్గొన్నారు.

సృష్టికి మూలం మహిళ: అంజయ్య

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సృష్టికి మూలం మహిళ అని శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం నూతలపాటి అంజయ్య పేర్కొన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు' ఆ పాఠశాల వ్యవస్థాపకురాలు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల, పాటలు, నృత్య పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ప్రిన్సిపల్ లక్ష్మీపతి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం అంజయ్య మాట్లాడుతూ ఆత్మీయత పంచే మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ అప్పాజీ, కో-ఆర్డినేటర్ గోపి, అశోక్ ఉన్నారు.

'సుమేధ'లో ఉమెన్స్ డే సెలెబ్రేషన్స్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీ సుమేధ హైస్కూల్‌లో శనివారం ఉమెన్స్ డే వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాలలో మహిళలు సాధించిన కృషి, విజయాలను గుర్తించడానికి వారిని అభినందించడానికి మహిళా దినోత్సవం ఒక ప్రత్యేక వేదిక అని చెప్పుకోవాలని మాట్లాడారు. కుటుంబాన్ని కాపాడే బలం సమాజంలో వెలుగు నింపే శక్తి మహిళకు మాత్రమే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదనందిపాడు : సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) పిలుపుమేరకు గుంటూరు వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం(చుట్టుగుంట) వద్ద ఈ నెల 10న ఉదయం 10 గంటలకు స్వామినాథన్ కమిటీ సిఫార్సులను పూర్తిగా అమలు చేయాలని, కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, బర్లి పొగాకు పంటను టొబాకో బోర్డు పరిధిలోకి తీసుకురావాలని, బర్లి పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని జరగనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రాజమోహనరావు, యార్లగడ్డ అంకమ్మచౌదరి, బోడావుల హనుమంతరావు, కొల్లా రామన్ శనివారం కొల్లావెంకయ్య గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

నేడు శ్రీ కల్పధాత్రి టౌన్‌షిప్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం



విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జేకేసీ కళాశాల రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీ కల్పతరు వారి నూతన సంస్థ శ్రీ కల్పధాత్రి టౌన్‌షిప్ నూతన కార్యాలయాన్ని ఆదివారం ఉదయం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్ ప్రారంభించనున్నట్లు సంస్థ ఎండీ రాజవరపు రవి తెలిపారు. గుంటూరులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నలభై సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎన్నో వెంచర్స్ వేసి కస్టమర్లకు అందించామని తెలిపారు. రానున్న రోజుల్లో రాజధాని సమీపంలో క్రొత్త లే అవుట్ అన్ని అప్రూవల్‌తో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీవీ సుబ్బారావు, శ్రీధర్, వెంకటేశ్వరరావు, మద్ది సుబ్బారావు, వైవీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారు: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పురుషులతో సమానంగా రాష్ట్ర మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నా రని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఈ సందర్భంగా వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిలర్స్‌గా గతంలో 8 మంది గెలిస్తే, వారిలో 7 గురు మహిళలే ఉన్నారని, అందరూ కూడా గొప్ప పోరాట పటిమ ప్రదర్శించారే కావడం సంతోషించాల్సిన విషయమన్నారు. మహిళలను అమితంగా గౌరవించే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఆయన ముందుచూపుతో డ్వాక్రాసంఘాలు ఏర్పాటుచేసి, కుటుంబాలే మహిళలపై ఆధారపడే పరిస్థితి తీసుకొచ్చారని ఆయన అన్నారు. చంద్రబాబు ఆలోచనలే రాష్ట్రానికి పెద్ద పెట్టుబడి అని, ఆయన పాలనకు మోదీ సహాయ సహకారాలు లభించడం, పవన్ కల్యాణ్ చేదోడుగా నిలవడం రాష్ట్రానికి శుభసూచకమన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా బజార్ లో ఏర్పాటు చేసిన వివిధ రకాల వస్తువులను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ జంగా కృష్ణమూర్తి, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి: శిల్ప సింధూర

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా ప్రతి ఒక్క మహిళ లక్ష్య చేతనలో ముందుకు సాగాలని ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కడియాల శిల్ప సింధూర పిలుపునిచ్చారు. గుంటూరు కొత్తపేట శివాలయం సమీపంలో ఉన్న ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఎండి డాక్టర్ శిల్ప సింధూర ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు' శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీర్నాల ప్రత్యూష్, డాక్టర్ పినాక పృథ్వీ, డాక్టర్ ఎం.వి.హరికలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వైద్య పరంగా వివిధ రకాల సేవలు అందించిన పలువురు మహిళలను ఆమె శాలువాలతో ఘనంగా సత్కరించారు. మహిళలకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. తాము హాస్పిటల్ ప్రాంగణం నందు నిర్వహించిన ఉచిత ఓపీకి భారీ సంఖ్యలో మహిళలు హాజరై సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ కో-ఆర్డినేటర్ పంతగాని యోహాన్, పలువురు ప్రముఖులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ షమా సుల్తానాకు 'ఉత్తమ మహిళా' అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు ముంబైలో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రల్ నందు 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఎం పవర్' అనే అంశంపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హోప్‌విన్ హాస్పిటల్ చైర్‌పర్సన్ డాక్టర్ షమా సుల్తానా తన జీవన కథను తెలియజేశారు. వైద్య పరంగా చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి యూనియన్ బ్యాంక్ ఇండియా సెంట్రల్ వారు డాక్టర్ షమా సుల్తానాకు 'ఉత్తమ మహిళా అవార్డు' అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళకు సెల్ఫ్ కేర్ అనేది ముఖ్యమన్నారు. ఎటువంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా మన మనోధైర్యాన్ని కోల్పోకుండా ముందుకు సాగి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఎంఎస్ఎంఈపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని, మహిళల్లో ఎంఎస్ఎంఈ ఎంపవర్‌మెంట్ తీసుకురావాలన్నారు. మారథాన్ రన్నర్ గిన్నిస్ రికార్డ్ హోల్డర్ క్రాంతి సెల్వి, యూనియన్ బ్యాంక్ ఇండియా స్టాఫ్ శ్రేష్ఠ దివ్యాంజన్ అవార్డుయి, చోగ్మిన్ యాంగ్మో అనే మహిళలను యూనియన్ బ్యాంకు వారు ఈ సందర్భంగా సన్మానించారు. అలాగే అనేక రకాల కల్చరల్ ఆక్టివిటీస్ కూడా నిర్వహించారు. గుంటూరులో డాక్టర్ షమా సుల్తానా హోప్‌విన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చేస్తున్న వివిధ రకాల కార్యక్రమాలను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రల్ వారు కొనియాడారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రల్ ఆఫీస్ సిబ్బంది, ముంబై వాసులు పాల్గొన్నారు.

ప్రతీ ఆడబిడ్డలో అమ్మను చూద్దాం : ఆళ్ల

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్త్రీ లేనిదే సృష్టి లేదని, ప్రతీ ఆడబిడ్డలో అమ్మను చూసుకుందామని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా బ్రెస్ట్ క్యాన్సర్ నిపుణురాలు డాక్టర్ ఆరే ప్రియాంకను జనసేన నేతలు ఘనంగా సన్మానించారు. మహిళలకు అత్యంత ప్రాణాపాయంగా మారిన బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ ఎంతోమందిని క్యాన్సర్ ముప్పు నుంచి కాపాడిన డాక్టర్ ఆరే ప్రియాంకను సన్మానించటం ఆనందంగా ఉందన్నారు. అత్యాచారాలు లింగ వివక్ష, అసమానతలు లేని సమాజం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రోహిణి రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్ జనసేన నేతలు మెహబూబ్ బాషా కోలా అంజి పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పెదకాకాని : జనసేన పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పెదకాకానిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరుగు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు మండలం నుంచి పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ ఆర్గనైజర్ సెక్రెటరి మైలా శ్రీనివాసరావు(బుజ్జి), మండల అధ్యక్షులు వీరెళ్ళ వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షుడు మండలనేని శ్రీను, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజధాని మహిళా రైతులకు సత్కారం

విశాలాంధ్ర-తుళ్లూరు : సుదీర్ఘకాలం పాటు సాగిన అమరావతి మహోద్యమంలో ముందుండి పోరాడిన రాజధాని మహిళా రైతులను సత్కరించారు. స్ఫూర్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బాపూజీ పాఠశాలలో మహిళా రైతులకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. నిర్బంధాలకు వెరవక ఉద్యమం సాగించి అందరిలో స్ఫూర్తిని కలిగించారని కొనియాడారు. కార్యక్రమంలో దొండపాడు, తుళ్లూరు మాజీ ఎంపీటీసీలు మైనేని గిరిజా, జె.ఏడుకొండలు, స్ఫూర్తి సేవా సంస్థ కార్యదర్శి టి.రవి తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-దుర్గి: సోమవారం నుంచి మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తారని తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ శనివారం తెలిపారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఉన్న యెడల హాజరై పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

వీఐటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-తుళ్లూరు : వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అర్జున అవార్డు(షూటింగ్) గ్రహీత ఇషా సింగ్ హాజరయ్యారు. జీవితంలో విజయం సాధించాలంటే కష్టపడి పనిచేయాలని సూచించారు. విద్యార్థులు తక్కువ మార్కులు వచ్చాయని బాధపడకుండా చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు. వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్‌వీ కోటా రెడ్డి మాట్లాడుతూ మహిళలకు వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయ అడ్మిషన్లలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. 2017 సంవత్సరంలో వీఐటీ క్యాంపస్‌లో కేవలం 8 శాతం మహిళా విద్యార్థులతో ప్రారంభమైందని, ఇది ఇప్పుడు 33 శాతంకి పెరిగిందని, త్వరలోనే ఇది 50 శాతానికి చేరుతుందని ఆశిస్తున్నామని అన్నారు. విటోపియా 2025 వార్షిక క్రీడలు, సాంస్కృతిక ఉత్సవం రెండవ రోజు సాయంత్రం జరిగిన ప్రొ-షోలో షల్మాలి ఖోల్గడే(ప్రముఖ నేపథ్య గాయని), కార్తీక్(ప్రముఖ నేపథ్య గాయకుడు), డీజే యష్ల సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వీఐటీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీశ్ చంద్ర ముదిగంటి, డాక్టర్ కృష్ణ సామి(విటోపియా కన్వీనర్), డాక్టర్ ఖాదీర్ పాషా(స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్) తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత ఇండియా కోసం వీఐటీ-ఏపీ..

విటోపియా 2025 వార్షిక క్రీడలు, సాంస్కృతిక ఉత్సవం రెండవ రోజు పురస్కరించుకొని నిర్వహించిన మారథాన్‌కు ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ హాజరయ్యారు. వీఐటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీవీ సెల్వంతో కలసి డ్రగ్స్ రహిత ఇండియా కోసం మారథాన్ ప్రారంభించారు. మత్తు పదార్ధాలకు యువత బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వారిని కాపాడటం కోసం డ్రగ్స్‌పై అవగాహన కల్పించటానికి, డ్రగ్స్ రహిత ఇండియా కోసం మారథాన్‌ను నిర్వహించారు. అనంతరం విద్యార్థుల చేత డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీశ్ చంద్ర ముదిగంటి, డాక్టర్ కృష్ణ సామి(విటోపియా కన్వీనర్), డాక్టర్ ఖాదీర్ పాషా (స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్), డాక్టర్ ఎన్.రామచంద్రరావు(ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్) తదితరులు పాల్గొన్నారు.

పదిలో మంచి మార్కులు సాధించాలి

విశాలాంధ్ర - విను కొండ : స్థానిక గీతాం జలి స్కూల్లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కో లు సభను గంగినేని కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ చిన్నారులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. గత సంవత్సరం 10వ తరగతిలో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు నగదు పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్, కెరీర్ కౌన్సెలర్ డా. ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ జీవితంలో ఖచ్చితమైన లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకు సాగాలని, పదవ తరగతి నుండే మంచి మార్కులు సాధించాలని కోరారు. ఆడ పిల్లలను కించప రిచే విధంగా చూడకూడదు అని, మన ఇంట్లో ఆడ వారిని ఎలా గౌరవిస్తామో ఆలా వారిని గౌరవించాలని కోరారు. అలాగే విజ్ఞాన్ విద్యాసంస్థల నుండి విచ్చేసిన శ్రీమన్నారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యతో మంచి లక్ష్యాలను చేరుకోవాలని, చెడు వైపు ఆకర్షించకుండా మంచి పునాదిని ఏర్పాటు చేసుకో వాలని కోరారు. గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ వై.శేషగిరి రావు మాట్లాడుతూ సినిమా ప్రభావంతో విద్యార్థులు చెడిపోతున్నారని అది మంచి పరిణామం కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.కృష్ణవేణి, కరస్పాండెంట్ వై.లక్ష్మణ కిషోర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి తిరుపతమ్మ సేవా సమితి ప్రచార కమిటీ నియామకం

విశాలాంధ్ర-దాచేపల్లి: శ్రీలక్ష్మి తిరుపతమ్మ సేవా సమితి ప్రచార కమిటికి సంబంధించి పలువురు నియమితుల య్యారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తోకా కృష్ణ స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు అన్నం సైదులు దాచేపల్లికి చెందిన పలువురిని నియమించారు. వారిలో పల్నాడు జిల్లా అధ్యక్షుడుగా యలమల వెంకటేశ్వర్లు, మండల శాఖ అధ్యక్షునిగా కొత్తా రామారావు, ప్రచార సేవకు లుగా అప్పయ్య, గంటా అమర్నాథ్‌ను నియమించినట్లు అన్నం సైదులు తెలిపారు.

కృష్ణానదిలో మహిళ మృతదేహం

విశాలాంధ్ర - దాచేపల్లి : కృష్ణానదీ తీరానున్న తంగెడ గ్రామంలో గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహాన్ని (అస్థి పంజరం) శనివారం స్థానికులు గుర్తించారు. ఉన్న త పాఠశాల వెనుక భాగానున్న అటవీ భూముల్లో మహి ళ అస్థి పంజరం ఉంది. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సౌందర్ రాజన్ తెలిపారు.

సిమెంట్ కర్మాగారంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - దాచేపల్లి : గామాలపాడు లోని సాగర్ సిమెంట్స్ కర్మాగారంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. క్లబ్ ప్రెసిడెంట్ రుక్మిణి, వైస్ ప్రెసిడెంట్ కవితతో పాటు మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉచిత యోగ శిక్షణ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్లో 78వ యోగ శిక్షణా శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కాపుగంటి శివప్రసాద్ గురూజి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరం ఉదయం 5గంటల నుంచి 7గంటల వరకు 28 రోజుల పాటు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

మహిళల సాధికారతకు చంద్రబాబు కృషి: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : జ్యోతిరావు పూలే, ఎన్టీఆర్ బాటలో రాష్ట్రంలో మహిళా సాధికారిత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పదింతలు కృషి చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. నాడు జ్యోతిరావు పూలే దంపతుల సంస్కరణ ఉద్యమంతో మహిళా సాధికారితలో విద్య అవసరం గురించి తెలిపారని వారి సంకల్పాన్ని ఆడవారికి ఆస్తి హక్కు ద్వారా ఎన్టీఆర్ ముందుకు తీసుకుని వెళ్లారన్నారు. అదేబాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ప్రగతిపథాన ముందుకు నడిపిస్తున్నారన్నారు. శనివారం వినుకొండ టిడిపి కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి మహిళామణులకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల సాధికారితకు డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చి.. దేశానికే ఆదర్శంగా నిలిచిన ఘనత సీఎం చంద్రబాబుదే అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు ఉన్న మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఇటీవలి రాష్ట్ర బడ్జెట్‌లో మహిళాశిశు సంక్షేమానికి రూ. 4,332కోట్లు కేటాయించిదం,ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రాయితీ రుణాలు సాధికారితస్వప్నంలో భాగంగా చేస్తున్నవే అన్నారు. మహిళలకు ఎక్కడ గౌరవం, సంతోషం ఉంటాయో, ఎక్కడ చట్టాల్ని గౌరవిస్తారో అక్కడ అభివృద్ధి ఉంటుందన్నారు. తమ ప్రభుత్వంలో ఇళ్లు, ఇంటి పట్టాలు ప్రతిదీ కూడా మహిళల పేరుతోనే ఇస్తున్నామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళలకు ర్యాపిడో వాహనాలు అందించడం వారికి ఉపాధి అవకాశాల్లో కొత్తశకానికి నాందిగా పేర్కొన్నారు. తద్వారా మహిళలకు ఉపాధి, రక్షణ రెండూ లభిస్తాయన్నారు. ఈ సందర్భంగానే తన విజయాలు బాటలు వేసింది, ఆది గురువుగా నిలిచింది తన మాతృమూర్తి అని గుర్తు చేసుకున్నారు. ఆమెతో పాటు అక్క ఎంతో చేశారన్నారు. అలాంటి అక్కచెల్లెమ్మలు అందరికీ మహిళాదినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మహిళా కౌన్సిలర్లు, మహిళా ప్రజాప్రతినిధులు, తెలుగు మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - విను కొండ : స్థానిక గీతాం జలి స్కూల్స్ నందు మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, మహిళా ఉపాధ్యాయులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ప్రాముఖ్యతను వారి సేవలను కొనియాడారు. సమాజంలో మహిళల పాత్ర ఉన్నతమైనదని, వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందని పేర్కొన్నారు. మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలని కోరారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను సన్మానించి వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల ఉపాధ్యాయ మహిళలు మరియు వై.శేషగిరిరావు, అయూబ్ ఖాన్, విశ్వనాథం, పీవీ సురేష్ బాబు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ స్ఫూర్తి టైలర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొత్తపే టలోని అంజన బోటిక్స్ లేడీస్ టైలర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా టైలర్ కే.అంజనాను పట్టణంలోని టైలర్లు మరియు మహిళా టైలర్ల ఆధ్వర్యంలో దుశ్శా లువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎస్ కే యం డి హుస్సేన్ (బాండ్), కార్యదర్శి చిమ్మన గోవింద రాజులు మాట్లాడుతూ నేటి సమా జంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని విద్యా, ఉద్యోగం, వైద్యం, రాజకీయం, వ్యాపారం పారి శ్రామిక తదితర రంగాలలో మగవా రికి దీటుగా రాణిస్తున్నారని. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ కుటుంబానికి చేదోడువా దోడుగా ఉంటున్నారని అటువంటి మాతృమూర్తులకు ఈ అంతర్జా తీయ మహిళా దినోత్సవం నాడు వారికి శు భాకాంక్షలు తెలియజేస్తూ మా మహిళా టైలర్ లను సత్కరించ కోవడం ఆనందంగా ఉందన్నారు. టీవీ నారాయణ, కారుపల్లి ఆంజనే యులు, గద్దల వందనం, వి.ఎస్.ఆర్ సీతారామయ్య, కోటయ్య ఎస్కే మస్తాన్, పట్టణ టైలర్లు మరియు మహిళా టైలర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పెదకూరపాడు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టిడిపి జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి షేక్ ముంతాజ్ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలి, సమాజంలో గౌరవంగా బ్రతకాలి, మహిళలందరి ముఖంలో చిరునవ్వు వుండాలి అనేది నాకాంక్ష అని ఆమె అన్నారు. మహిళా సాధికారత కోసం అహర్నిశలు కష్టపడదాం ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదాం అన్నారు. అమ్మగా, చెల్లిగా,అక్కగా,భార్యగా అన్ని పాత్రలు ఒక ఆడది పోషిస్తూ ప్రతి మగాడి విజయం వెనుక మహిళలు ఉండి నడిపిస్తున్నారని ఆమె అన్నారు. మహిళ అంటే ఒక ఆదిశక్తి కాదు ప్రేమ స్వరూపి అని ఆమె అన్నారు. పల్నాడు జిల్లా ప్రజలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర-మాచర్ల : రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సెక్రటరీ బుంగా రమణారావు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని రైల్వే రోడ్డు లోని బిసి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అనేక రంగాలలో రాణించిన పలువురు బిసి మహిళలను పూలమాలలు దుశ్శాలు వాళ్లతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ జింకల నాగేశ్వర యాదవ్, షేక్ బాధన్ బాయ్, భీమవరపు శ్రీనివాసరావు, పోతులూరి పిచ్చయ్య, ముప్పూరి భాగ్యలక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

PASSPORT MISSING

I, Purna Sai Chinnam, S/o. Venkateswarlu, would like to inform that my passport has lost on 05-03-2025 in xerox shop at Prathipadu centre . The details of the passport are as follows: Passport Number: R4565762, Date of Issue: 27th August 2017, Date of Expiry: 28th August 2027 Permanent Address: 9-93, Chinnam Metta, Prathipadu, Guntur, Pin Code: 522019. If anyone comes across the lost passport, please return it to the address mentioned above. Your cooperation is appreciated.

Contact Information:
Phone number: 9441113351

దస్తావేజు పోయినది

నేను గుంటూరుజిల్లా, ప్రత్తిపాడు(మం), గనిక పూడి గ్రామ కాపురస్తులు కల్లూరి నరసింహారావు గారి కుమారుడు కల్లూరి వెంకటేశ్వరరావు అను నా పేరుకి ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.304/2006గా రిజిస్ట్రరు కాబడిన దఖలు దస్తావేజు పున్నటు వంటి కవర్ తీసుకొని, గనికపూడి నుండి ప్రత్తిపాడుకు ఆటోలో వెళుతుండగా, ఎక్కడో జారి పడిపోయినది. ఎక్కడ విచారించినను దానిజాడ తెలియరాలేదు. కావున ఎవరికైన దొరికితే నాకు అందచేయవలసినదిగా కోరు చున్నాను. ఒకవేళ సదరు దస్తావేజు దొరికిన యెడల నేను తిరిగి యివ్వగలను.

సంప్రదించవలసిన ఫోన్ నెం: 7569119315

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన గుంటూరునిటీ, శ్రీనగర్ 8వ లైను, డోర్.నెం.7-16-193/1 కాపురస్తులు నూర్ బాషబాజి గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ది. 23-01-2019న నల్లపాడు యస్.ఆర్.ఓ.లో రిజిస్ట్రరు కాబడిన విక్రయ ద.నెం.658/1919గా గుంటూరు మున్సిపాలిటీలో చేరిన రెడ్డిపాలెం లోకాలిటీలోని గుంటూరు గ్రామ డి.నెం.361లో యు.4-02సెంట్లు భూమిలో వేయబడిన ప్లాట్లలో ప్లాన్ దాఖలా ప్లాట్ నెం.24 బావతు చ.గ.164-6లు స్థలములో తూర్పుదరిన చ.గ. 73-11లు స్థలమును కొనుగోలుచేసి సర్వ హక్కులతో అనుభవించుచున్నారు. అట్టి ఆస్తికి చెందిన లింకుదస్తావేజు అయిన విక్రయ ద.నెం. 3376/2016 యస్.ఆర్.ఓ.గుంటూరులో రిజిస్ట్రరు కాబడిన దస్తావేజు మరియు మరికొన్నిడాక్యు మెంట్లను ది.05-03-2025న కవరులో పెట్టుకొని నాక్లయింటు అరండల్‌పేట 9వ లైనులో గల జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళి జిరాక్స్ తీయించుకొని వస్తుండగా పైన పేర్కొన్న ఒరిజినల్ లింకు విక్రయ ద.నెం. 3376/2016 పోయినది. సదరు దస్తావేజు కోసం నాక్లయింటు ఎంత వెతికినా, అక్కడ పలువురిని విచారించినను దొరకియుండలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేయ గలరు. అట్లు గాక సదరు దస్తావేజును ఎవరైనా దుర్వినియోగ పరచినయెడల నాక్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

కె.ఏ. విల్సన్, అడ్వకేట్.
3/10 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 94407 52001

జాతీయ స్థాయిలో ఎల్లో రేటింగ్ సాధించిన కొత్తపల్లి పాఠశాల

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో కొత్తపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నేషనల్ గ్రీన్ స్కూల్ ప్రోగ్రామ్‌లో భాగంగా జాతీయ స్థాయిలో స్కూల్ ఎల్లో రేటింగ్ సాధించిందని ప్రధానోపా ధ్యాయులు బ్రహ్మారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రోగ్రామ్ లో భాగంగా తమ పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తారన్నారు. మధ్యాహ్న భోజన పథకమును ప్రభుత్వ నియమాల కనుగుణంగా అమలు చేస్తున్నామని అన్నారు. జాతీయ స్థాయిలో తమ స్కూల్ ఎల్లో రేటింగ్ సాధించటంలో కో-ఆర్డినేటర్‌గా ఉపాధ్యాయులు వై.మల్లిఖార్జునరావు వ్యవహరించారని అన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ఎల్లో రేటింగ్ సాధించటం పట్ల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు మల్లిఖార్జునరావును ఎంవోలు హావేల, డి. బ్రహ్మేశ్వర రావు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ జంగుల పెద్ద శేషయ్య, గ్రామ పెద్దలు అభినందించారు.

ఆటో ప్రమాదంలో కూలీలకు గాయాలు

విశాలాంధ్ర-యడ్ల పాడు: యడ్లపాడు తిమ్మాపురం గ్రామాల నడుమ 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఉప్పువాగు వంతెన సమీపంలో శనివారం ఉదయం యడ్లపాడుకు చెందిన మిర్చి కూలీలతో తిమ్మాపురం వైపు వెళుతున్న ఆటోను వెనుకనుండి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో 10 మంది వరకు మహిళా కూలీలు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన రహ్మతుల్లా (38)ను కె ఎం సి వైద్యశాలకు అక్కడినుండి గుంటూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ఆటో డ్రైవర్‌తో సహా మరికొందరు చిలకలూరిపేట, నరసరావుపేటలలో చికిత్స పొందుతున్నట్లు పోలీసుల సమాచారం. ఆటో పల్టీలు కొట్టి ధ్వంసం కావటం ప్రమాద తీవ్రతను తెలుపుతోంది.

మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-దాచేపల్లి : ఇరికేపల్లిలోని తెలుగు బాప్టిస్టు చర్చిలో శని వారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కనుల పండువగా జరుపుకు న్నారు. పాస్టర్ తగరం ప్రేమయ్య, మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు నాగెండ్ల సుమతీరత్నం తదితరులు మాట్లాడారు. అనంతరం మహిళలను ఘనంగా సత్కరించారు.

విశాలాంధ్ర-పొన్నూరు: అంతర్జా తీయ మహిళా దినో త్సవ సందర్భంగా పిబిఎన్ కళాశాలలో శనివారం ఘనంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ విసుజన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ డివిస్ తేజ మాట్లాడుతూ మహిళలు శారీరకంగా మానసికంగా ఎమోషనల్ గా బలంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆమె పేర్కొన్నారు. అధ్యా పక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎంను సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర-మంగళగిరి : నీరుకొండ గ్రామంలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మార్చి 11వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజతో కలిసి పరిశీలించారు. యూనివర్సిటీలో ముఖ్యమంత్రి ప్రసంగించే ఆడిటోరియం, శంకుస్థాపన చేసే ప్రదేశాలను పరిశీలించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు. తొలుత యూనివర్సిటీకి విచ్చేసిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ రావు స్వాగతం పలికారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీ మహిళా ప్రొఫెసర్లు మాగంటి శిరీష, ఆయేషా, పంకజ్ పారక్, రేవతి బాలక్రిష్ణన్లు కలెక్టర్ నాగలక్ష్మిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి తహశీల్దార్ దినేష్ రాఘవేంద్ర, డీఎస్పీ మురళి తదితరులు ఉన్నారు.

లోక్ అదాలత్‌లో 100 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 100 కేసులు పరిష్కరించినట్లు అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ పి.ప్రశాంత్ తెలిపారు. జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ సివిల్ 25, క్రిమినల్ 55, ఎక్సైజ్12, భరణం3, ముందస్తు రాజీ కేసులు5 పరిష్కరించినట్లు తెలిపారు. వాటి విలువ రూ. 90,40,655లు ఉండనున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుంద్రకోట శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు అనిల్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి జాతీయ స్థాయిలో బహుమతి

విశాలాంధ్ర-తెనాలి : శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థిని తెనాలికి చెందిన నలుకుర్తి నిహారిక న్యూఢిల్లీలోని అమిటీ యూనివర్సిటీ నోయిడాలో జరిగిన 38వ యూనిఫెస్ట్ జాతీయ స్థాయిలో స్కిట్ విభాగంలో రెండు బహుమతులను సాధించిన సందర్భంగా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నిర్వాహకులు అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

మహిళలను గౌరవించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మహిళలకు గౌరవించటం ప్రతి ఒక్కరి విధి అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. ఈ మేరకు శనివారం ఎన్టీఆర్ స్టేడియం నందు లాఫింగ్ క్లబ్ అధ్యక్షులు షేక్ లాల్ వజీర్, లాఫింగ్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చందు హనుమాయమ్మ, జయమ్మలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా, చీరలు ఎమ్మెల్యే మాధవి అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ కిషోర్, లక్ష్మి, ప్రసన్న, సంధ్య, రామారావు, శ్రీనివాస్, విజయలక్ష్మి, మలేశ్వరి, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య సేవా శిబిరం

విశాలాంధ్ర - దాచేపల్లి : కేసానపల్లిలోని గీతా గురుకులం ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్య సేవా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనిశెట్టి సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థోపెడిక్ డాక్టర్ ప్రకాష్ రావు వస్తున్నారు. కీళ్ళు, మెడ, నడుము, ఎముకలు, కండరాల విభాగాల్లో పరీక్షించి వైద్య సేవలు అందిస్తారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపటి ధర్నాను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పెదకాకాని : గుంటూరులో ఈ నెల 10వ తేదీన జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి పిలుపునిచ్చారు. పెదకాకాని సీపీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు, కౌలు రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక, కూలీ రైతు సంఘాల పిలుపు మేరకు ఈ నెల 10న ఉదయం 10 గంటలకు రాష్ట్ర వ్యవసాయ కార్యాలయం వద్ద ధర్నాను తలపెట్టినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం 2021లో ఢిల్లీ రైతు ఉద్యమ విరమణ సందర్భంగా ఎస్‌కేఎం నాయకత్వానికి వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా ద్రోహం చేసిందన్నారు. మద్దతు ధరలు, రైతులకు ఆర్థిక తోడ్పాటు వంటి అంశాలతో కేంద్ర ప్రభుత్వమే నియమించిన పార్లమెంటరీ కమిటీ చేసిన సూచనలు అమలుపరిచేందుకు సిద్ధం కాలేదన్నారు. విద్యుత్ సవరణ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలనుకుంటున్నదన్నారు. మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి మరొక మూడు పథకాలను రూపొందించి రైతుల అజమాయిషీలో ఉన్న ప్రాథమిక సహకార సంఘాలను, పాడి రైతుల సహకార సంఘాలను, మత్స్యకార సహకార సంఘాలను పెట్టుబడిదారులకు అప్పగించేందుకు చట్టం చేసిందన్నారు. డిజిటల్ అగ్రి మిషన్ పేరుతో 11 కోట్ల మంది రైతులను కార్పొరేట్ కంపెనీల గొడుగు కిందకు చేర్చడానికి పథకము రూపొందించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం కేంద్రం చేస్తున్న అన్ని రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేస్తున్నదని, ప్రజలకు నష్టమైన సెకీ ఒప్పందాన్ని సైతం అమలు చేస్తుందని అన్నారు. సకల విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు. సోలార్ కంపెనీలకు రైతుల భూములను 30 సంవత్సరాలకు లీజుకు ఇస్తున్నదన్నారు. వారి వద్ద యూనిట్‌కు 3:13 పైసలకు కొనేందుకు ఒప్పందం చేసుకున్నదన్నారు. మిర్చికి ప్రకటించిన ధరల వ్యత్యాస పథకం రైతులకు ఏమాత్రం ప్రయోజనం కాదన్నారు. ధాన్యానికి పొరుగు రాష్ట్రాలు బోనస్ ఇస్తున్నా మన రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇవ్వడం లేదన్నారు. ఆరు లక్షల ఎకరాలలో మామిడి తోటలలో ఎర్రనల్లి పడిపూత రాలిపోతున్నా ఆదుకునే చర్యలు లేవన్నారు. జిల్లాలోని రైతు, కౌలు రైతులందరూ 10న గుంటూరు చుట్టుగుంట వద్ద గల వ్యవసాయ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీపీ జగన్నాథం, పుప్పాల సత్యనారాయణ(బుజ్జి), చంటి, వెంకటేశ్వర్లు, సాంబశివరావు, ఎల్లారావు, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు జిల్లా: మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రతి మహిళ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని ఇందుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతగానో ఉందని అన్నారు. మహిళా సాధికారతకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశం ప్రభుత్వమని అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని. రాజకీయాలలో రిజర్వేషన్లు అమలు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏర్పాటు చేసిన మహిళా సంఘాలు, డ్వాక్రా గ్రూపులు దేశంలోనే అగ్రగామిగా నిలిచాయని అన్నారు. బాల్య వివాహాలు, అత్యాచారాలు పలు అఘాయిత్యాలను ఎదుర్కొంటూ మహిళలు ముందు సాగుతున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన ఐటీ విప్లవంతో మహిళలు పురుషులతో సమానంగా సంపాదిస్తున్నారన్నారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యేలు డాక్టర్ అరవింద్ బాబు, పత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనో రే ఎస్పీ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ కృష్ణప్రియ, అధికారులు పాల్గొన్నారు.

తెనాలిలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు తెనాలి నియోజకవర్గంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించుకున్నారు. తెనాలి పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ ఛైర్పర్సన్ తాడిబోయిన రాధిక జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మహిళలతోనే ప్రగతి సాధ్యమవుతుందని, పురుష మహిళ బేధాలు లేకుండా అందరూ సమ భావనతో నడుచుకోవాలని అన్నారు. మహిళల ప్రమేయం లేకుండా సమాజ ప్రగతి అసాధ్యమన్నారు. మహిళలు ప్రపంచ వ్యాప్తంగా పురుషులకు ఏమాత్రం తీసిపోని విధంగా సత్తా చాటుతున్నారని కొనియాడారు. ఆర్థికాభివృద్ధిలో మహిళల పాత్ర ఘననీయంగా పెరిగిందని, వారు లేని రంగం ఏదీ లేదన్నారు. సంపాదనలో పురుషులను అధిగమిస్తున్నారని వారు పనిచేసే రంగాల్లో అపారమైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నారని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న మాట్లాడుతూ మహిళలు టెక్నాలజీని కాలానుగుణంగా అందిపుచ్చుకోవాలన్నారు. ఆర్థికాభివృద్ధిలో మహిళలందరూ భాగస్వాములు కావాలని చెప్పారు. వైస్ ఛైర్పర్సన్ అత్తోట నాగవేణి, 24వ వార్డు కౌన్సిలర్ పెదలంక లక్ష్మీలావణ్య, 38వ వార్డు కౌన్సిలర్ వీర్లపాటి విజయలక్ష్మిలు మహిళల ప్రగతిని గురించి వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది, సిఎంసిఓలు ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: శ్రీదేవి

విశాలాంధ్ర-తెనాలి : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజంలో పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా ముందంజలో వున్నారని భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) జిల్లా నాయకురాలు శ్రీదేవి చెప్పారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశ హాలులో ఇస్కఫ్ గుంటూరు జిల్లా సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సులో ఆమె మాట్లాడారు. సదస్సుకు అన్నమాచార్య యూనిట్ గాయని సి.హెచ్. అనురాధ అధ్యక్షత వహించారు. శ్రీదేవి తన ప్రసంగంలో మహిళలకు అన్ని రంగాల్లోతమకు అవకాశాలు కావాలని ఇది తమ హక్కు అని చెప్పారు. మహిళలకు సమాజతోడ్పాటుతో పాటు ప్రభుత్వ సహకారం అవసరమన్నారు. అధ్యక్షత వహించిన అనురాధ మాట్లాడుతూ ఇంటికి సమాజానికి వెలుగు నిస్తుంది మహిళలేనన్నారు. మహిళలు ఎన్నో అద్భుతాలు సాధించడం గర్వ కారణమన్నారు. సమాజంలో మహిళలకు సాధికారిత అవసరమన్నారు. విద్యార్థిని కన్నెగంటి మౌనిక మాట్లాడుతూ మహిళలు వృత్తి పరంగా వ్యక్తిగత జీవితంలో సమతుల్యతతో కర్తవ్యాన్ని నిర్వహించినపుడు అభివృద్ధి సాధించగల్గుతామన్నారు. సాంస్కృతికంగా కూడా మహిళలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. సభానంతరం శ్రీదేవి, అనూరాధ, మౌనిక, వాణి, వీణా, అరుణ, తిరుపతమ్మలు మృదు మధురంగా లలిత సంగీత విభావరి నిర్వహించారు. గాయకులకు సంగీత దర్శకుడు బొల్లిముంత కృష్ణ మెమొంటోలు అందజేశారు.

కళాశాలలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర, తెనాలి : వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్రనాథ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెనాలి, పరిసర ప్రాంతాల మహిళలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో కళాశాల ప్రధాన భూమికను పోషించిందన్నారు. మహిళలు నేడు అన్నిరంగాల్లో ముందంజలో ఉన్నారన్నారు. చట్టాలపై మహిళలు అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. మహిళా అధ్యాపకులు మహిళా దినోత్సవ అవశ్యకతను వివరించారు. డాక్టర్ షీలా, కాత్యాయిని, దేవి ప్రియ, షారోన్లీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాలలో..

విశాలాంధ్ర, తెనాలి : బుర్రిపాలెం రోడ్డులోని ఎఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో ఐపిఎ ఎస్ఎఫ్ఎఎస్ఎన్ చాప్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్, ఏపిటిఐ ఏపి రాష్ట్రశాఖ ప్రెసిడెంట్ డాక్టర్ కె.వెంకట రమణలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అమ్మాయిలు ధైర్యంగా ఉండాలని సమాజంలో గౌరవాన్ని కాపాడుకోవాలనీ, తాత్కాలిక ప్రలోభాలకు లోనుకాకుండా ముందుకు సాగాలని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పాటల పోటీలు, ఫ్యాషన్ షోలు నిర్వహించారు. కార్యక్రమంలో జి.నందగోపాలకృష్ణ, పి.భార్గవి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

తుళ్లూరులో మృతదేహం కలకలం



విశాలాంధ్ర-తుళ్లూరు: తుళ్లూరు పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా పోలీసులు మృతదేహాన్ని నీటిలో నుంచి బయటకు తీశారు. కాగా మృతుడు అమరావతి మండలం ధరణికోటకు చెందిన ధనేకుల వెంకటేశ్వరరావు (50)గా గుర్తించారు. గత పది రోజుల క్రితం వెంకటేశ్వర రావు కనిపించడం లేదని అమరావతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందినట్లు అమరావతి సీఐ పేర్కొన్నారు. పోలీసులు మృతిపై కేసు నమోదు చేశారు.

CHANGE OF NAME

I, RAYE ANILA GRESHA (Old Name), W/o. Raye Rama Krishna, Resident of Door No. 8-27-63, Maddirala Colony, 2nd Lane, Kakani Road, Guntur - 522001, Guntur District, Andhra Pradesh. I have changed my name as RAYE ANILA GRASH (New Name) W/o. Raye Rama Krishna. Hereafter my name is known as RAYE ANILA GRASH (New Name) W/o. Raye Rama Krishna.

మహిళలు భయాన్ని వీడాలి

విశాలాంధ్ర-తాడికొండ : మహిళలు సిగ్గు, బిడియం భయాన్ని వీడి అన్ని రంగాలలో రాణించాలని జై కిసాన్ నవరత్న ఫర్టిలైజర్స్ ఎండీ మహమ్మద్ రఫీ కోరారు. పొన్నెకల్లు సీపీఐ కార్యాలయంలో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం జరిగింది. ఆయన మాట్లాడుతూ నేడు పురుషులతో పాటు మహిళలు సైతం విద్యా, ఉద్యోగ, వ్యాపార రంగాలలో రాణిస్తున్నారని కొనియాడారు. మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు మహిళలను సన్మానించారు. అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రపంచ మహిళా దినోత్సవం జరిగింది. సుస్థిర వ్యవసాయం మహిళల పాత్ర అనే అంశంపై సెమినార్ జరిగింది. పొన్నెకల్లులో సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, గ్రామ కార్యదర్శి రామినేని రామారావు, రేపూడి శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎం.నళిని, పి. యు.మంజుష, ఎంపీడీఓ కె.సమతా వాణి, ఎంఈఓ తెనాలి ఇందిరా, ఏపీఎం ఆర్.సాంబశివరావు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఎంపీడీవో సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-నరసరావుపేట: రూరల్ మండలం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మహిళా సాధికారతను ముందు వరుసలో నిలిపిన ఎంపీడీవో, టివి కృష్ణకుమారి సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులకు, డ్వాక్రా సంఘాల మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారతకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, రూరల్ మండలం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు మహిళా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఎంపీడీవో కృష్ణకుమారి ముందు వరుసలో ఉన్నారని అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణ కుమారుని ఘనంగా సన్మానించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు.

మహిళలే సమాజ ప్రగతికి చోదక శక్తి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నేటి ఆధునిక మానవజాతి అభివృద్ధిలో మహిళలు పూర్తిస్థాయిలో భాగస్వాములు అవడం ద్వారానే సమాజ ప్రగతి అభివృద్ధి చెందుతుందని..., తమ పిల్లలను జాతి గర్వించదగ్గ పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో పాఠశాలలతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యతతో మెలగాలని కన్నా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ కన్నా మాస్టర్ పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక రైలుపేట కన్నా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఆర్టీసీ కాలనీ, పాత గుంటూరు, గుంటూరు వారి తోట, వల్లూరి వారి తోట, రైలు పేటలకు చెందిన కన్నా విద్యాసంస్థల విద్యార్థుల తల్లులకు క్విజ్, మహిళల అభివృద్ధిపై సినిమా పాటలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలతో పాటు పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క తల్లులకు బహుమతులు అందజేశారు. కన్నా విద్యాసంస్థల ముఖ్య సలహాదారు వి రాజేశ్వరి దేవి, ప్రిన్సిపల్ మక్కెన శ్రీదేవి, ఎన్ హమీనా, వి తనూజ, పి వాణి, బాంధవి తదితరులు పాల్గొన్నారు.

అకుంఠిత దీక్షతో ముందుకెళ్లగల
మహాశక్తి మహిళా లోకం : పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కష్టాలను ఎదుర్కొంటూ అకుంఠిత దీక్షతో ముందుకు వెళ్లగల మహాశక్తి మహిళా లోకం అని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక బృందావన్ గార్డెన్స్ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 కార్యక్రమంలో పెమ్మసాని చంద్రశేఖర్, కలెక్టర్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, శాసనసభ్యులు గల్లా మాధవి, మహ్మద్ నసీర్ అహ్మద్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఉద్యమకారులకు, వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలను చేరుకొని స్ఫూర్తిదాయకంగా ఉన్న నాయకురాళ్ళకు, కుటుంబం మొత్తాన్ని ముందుకు తీసుకువెళుతున్న అమ్మలకు, శ్రామజీవులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచాలని, ఆడపిల్లలో ఆత్మస్థైర్యం పెంపొందించేలా చిన్నప్పుడు నుంచే పెంచటం ద్వారా సమాజంలో ఇబ్బందులు ఎదురైతే వారు ధైర్యంగా ఎదుర్కొంటారన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ మహిళల సాధికారిత, ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సమాజంలో పురుషులు మహిళలకు తగిన గౌరవం అందించి ప్రోత్సహించటం ద్వారానే మహిళా సాధికారిత సాధ్యమయ్యి సమాజం అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందన్నారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ మహిళలపై ముఖ్యంగా 18 సంవత్స రాల లోపు బాలికలపై లైంగిక వేధింపులు ఎక్కువ శాతం కుటుంబ సభ్యులు, బంధువులు, సమీప ప్రాంతాల్లోని తెలిసిన వారి వలనే జరుగుతున్నాయని, వీటి విషయంలో మహిళలు కొద్దిగా జాగ్రత్త వహిస్తే 90 శాతం అఘాయిత్యాలు జరగకుండా అరికట్టవచ్చన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలను ఘనంగా సన్మానించి మెమెంటో, ప్రశంస పత్రం బహుకరించారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ ఎస్సీ కార్పొరేషన్ పీఎంఏజేఏవై పథకం ద్వారా 82 మంది స్వయం సహాయక సంఘాలకు రూ. 1,39,50,000 విలువ కలిగిన షీ ఆటోలను, మెప్మా ద్వారా 10 మంది మహిళలకు ర్యాపిడో ఈ బైక్ లను, విభిన్న ప్రతిభావంతుల విద్యార్థినిలకు ల్యాప్ టాప్‌లు, హియరింగ్ ఎయిడ్, వీల్ చైర్స్‌ను కేంద్ర మంత్రి పంపిణీ చేశారు. కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర- వినుకొండ : మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగులు ముందుకేయాలని వినుకొండ నియోజకవర్గ మహిళా సమాఖ్య కార్యదర్శి బూదాల చైతన్య అన్నారు. శనివారం వినుకొండ పట్టణంలోని వెన్నపూస కాలనీనందు సీపీఐ అనుబంధ సంఘం ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూదాల చైతన్య మాట్లాడుతూ స్త్రీమూర్తి గొప్పతనాన్ని వివరిస్తూ, మహిళలు సమాజంలోని అవకాశాలను అందుకుని ఆదర్శవంతంగా నిలవాలని, స్త్రీలు సంకల్పబలంతో ఏమైనా సాధించగలరని, అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలను శాలువాలతో సత్కరించి చీరలను పంపిణీ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు పిన్నబోయిన వెంక టేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, సుబే దార్, యాసిన్, ఎస్.కే మస్తాన్, జల్లి వెంకటేశ్వర్లు, నల్లబోతుల శ్రీనివాస రావు, లక్ష్మీ, నక్కా శ్రీదేవి, భూతమ్మ, పేరమ్మ, సుజాత పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించాలి

విశాలాంధ్ర - దాచేపల్లి : వేసవి కాలంలో ప్రధానమైన తాగునీటి ఎద్దడిని నివారించడానికి తగిన నిధులు సమకూర్చాలని ఇన్చార్జి ఎంపీపీ కందుల జాను ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు మూలగొండ్ల కృష్ణ కుమారి, గురజాల నియోజకవర్గ అభివృద్ధి అధికారి గబ్రూనాయక్, ఇన్చార్జి ఎంపీడీఓ పప్పుల రత్నం తదితరులు మాట్లాడారు. అధికారులు మాట్లాడుతూ పీ 4 సర్వేకు సహకరించాలని ప్రజలను కోరారు. సాగునీటి సమస్య పరిష్కారంలో భాగంగా వారబందీని అమలు చేస్తామన్నారు. గ్రామాల్లో చెరువులను నీటితో నింపి తాగునీటి ఎద్దడిని అరికడతామన్నారు. అనుమతి లేని ఆర్వో ప్లాంట్లను మూసివేస్తామన్నారు. భట్రుపాలెం సమగ్ర అభివృద్ధికి ప్రణాళికను తయారు చేసి ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. దీనిలో భాగంగానే రూ 1.30 కోట్లతో రోడ్ల నిర్మాణం, రూ 1.50 కోట్లతో సురక్షిత తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. తంగెడ, ముత్యాలంపాడు రోడ్లను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. సిమెంట్ పరిశ్రమల నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి నివారణకు వాటి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వద్దు... ముందుచూపుతో ఆలోచించండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, లఘు ఉద్యోగ్ భారతి వారి ఆధ్వర్యంలో నల్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ప్రమాద నివారణ అవగాహనా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ చంద్ర మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలను విద్యార్థులకు వివరించారు. భవన నిర్మాణానికి సంబంధించి రోడ్లపై ఇసుక, కంకర లాంటివి నిర్లక్ష్యంగా వదిలివేసినప్పుడు అటుగా వెళ్ళే ద్విచక్రవాహనదారులు గమనించక జారిపడి గాయాలపాలై ప్రాణాలు కోల్పవడం వింటూనే ఉన్నామని, అలాగే ఇండ్లలో నేలపై కొంచెం నీరు పడిన నిర్లక్ష్యంగా తుడవకపోవడం వలన జారిపడి కాళ్లు చేతులు విరగడం నిత్యం చూస్తూనే ఉన్నామన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిబంధనలు పాటించకపోవడం వలన ఎటువంటి దుష్పరిణామాలు జరుగుతున్నాయో మనం గమనిస్తూనే ఉన్నామన్నారు. మనం ఏ పని చేస్తున్న దాని ద్వారా ఏ ప్రమాదాలు సంభవించకుండా మన ఆలోచనలు ముందుచూపుతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో లఘు ఉద్యోగ్ భారతి గుంటూరు డివిజన్ కార్యదర్శి సీహెచ్ శ్రీధర్, హైస్కూల్ హెచ్ఎం జ్ఞాన ప్రసున తదితరులు పాల్గొన్నారు.

10న వ్యవసాయ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-తాడి కొండ : వ్యవసాయ రంగాన్ని కాపాడాలని, కార్పొరేటర్ రంగాన్ని వ్యతిరేకించాలని కోరుతూ ఈ నెల 10న గుంటూరు నగరంలోని చుట్టుగుంట సెంటర్‌లో వ్యవసాయ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ కోరారు. రైతు సమీకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన తాడికొండ విచ్చేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడారు. మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని ధ్వజమెత్తారు. క్వింటా మిర్చిని రూ.20 వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చింతల భాస్కరరావు, కె.పూర్ణయ్య, సాంబిరెడ్డి, సాంబశివరావు, రైతులు పాల్గొన్నారు.

మహిళలకు ఉన్నత స్థానం కల్పించిన ఘనత టీడీపీదే : ఎమ్మెల్యే



విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సమాజంలో మహిళలకు ఉన్నత స్థానం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం జిల్లా టిడిపి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్డీఏ కూటమి మహిళా నేతలకు మెగా మెడికల్ క్యాంపు 2 రోజులపాటు నిర్వహించారు. 2వ రోజు పరిక్షలు చేయించుకున్న మహిళలకు రిపోర్ట్ లు అందించి నిష్ణాతులు అయిన వైద్య సిబ్బందితో సూచనలు చేయించి, వారికి మెడిసిన్ ను ఉచితంగా అందజేసారు. అనంతరం ఎన్డీయే కూటమి మహిళా నేతలు వైద్య సిబ్బందితో కలిసి మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కేకు కట్ చేసి ఎమ్మెల్యే మహిళకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సమానత్వం కోసం, సాధికారత కోసం, హక్కుల పరిరక్షణ కోసం ఆది నుంచి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందని ఎమ్మెల్యే మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి జ్యోతి, శ్రీవల్లి, ఆడకా పద్మావతి, నేపాక పద్మ, పానకాల వెంకట మహాలక్ష్మి, పేరం అనిత, చెంబేటి మణీ కుమారి, గంటా మౌలిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడికృష్ణాజిల్లా సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్టు ఎంపిక

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూలు క్రీడా మైదానంలో ఉమ్మడి కృష్ణాజిల్లా సబ్ జూనియర్ (16 సంవత్సరాల లోపు) బాల బాలికల కబడ్డీ జట్లను ఎంపిక చేశారు ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు అప్పికట్ల రామారావు, మండలి మనోహరి పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపిక లో రెండు జిల్లాలలోనివివిధ హై స్కూల్స్ నుంచి బాలుర విభాగంలో12మంది క్రీడాకారులు తోపాటు మరొక ఆరుగురిని (రిజర్వుడు) ఎంపిక చేశారు. అలాగే బాలికల విభాగంలో 15 మంది క్రీడాకారిణిలనుసెలెక్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో వారిద్దరి వ్యాయామ ఉపాధ్యాయులు పి రవీంద్రబాబు (తాడంకి), బి పి ఎస్ ప్రసాద్ (లింగారెడ్డి పాలెం), ఆర్ శ్రీధర్ (మేడూరు), వి వెంకటేశ్వరరావు (అల్లూరు), ఎస్ కృష్ణ ప్రసాద్ నాయక్ (మల్లెల), కళ్యాణి (శాప్ కోచ్) తమ సహకారాన్ని అందజేశారు. కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లాలలోని 37 పాఠశాలల నుంచి 150 మంది పైగా క్రీడాకారులు ఈ పోటీలకు హాజరైనారు. ఎంపికైన క్రీడాకారులకు యూనిఫారం కృష్ణా జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు బహుకరించారు.

బొత్సపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాజధాని అమరావతి ప్రాంతం స్మశానమని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ శాసనమండలిలో చేసిన వ్యాఖ్యలపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య డిమాండ్ చేశారు.శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీలు రాజధాని అమరావతి ఘోస్ట్ సిటీ అని, స్మశానమని వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.గతంలో వైకాపా ప్రభుత్వంలో అమరావతి పై కక్షపూరితంగా వ్యవహరించి, రైతుల్ని మహిళలని తీవ్రంగా వేధించారన్నారు. అధికారం కోల్పోయిన వైకాపా నాయకులు అమరావతి పట్ల కక్షపూరితంగానే వ్యవహరిస్తున్నారన్నారు. రాజధాని అమరావతి పై వైకాపా నాయకులు దుష్ప్రచారాలు చేస్తే చూస్తూ సహించబోమన్నారు. రాజధానిలో జరుగుతున్న రూ. 40 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు అమరావతిలో జరుగుతున్నాయా, ఘోస్ట్ సిటీలో జరుగుతున్నాయా అని మంత్రి నారాయణ చెప్పాలన్నారు. ఎమ్మెల్సీ బొత్స, రవీంద్రబాబులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కళ్యం రాజశేఖరరెడ్డి,రెల్లి సంక్షేమ సంఘం నాయకులు శిరంశెట్టి నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నందివాడ మండలంలో ఆర్టీసీ బస్సులు నడపాలి : హేమంత్

విశాలాంధ్ర-గుడివాడ : రెండు నెలలుగా గుడివాడ నియోజకవర్గం లోని నందివాడ, గుడ్లవల్లేరు మండలం లోని గ్రామాలకు నేటికి ఆర్టిసి బస్సుల కనెక్టివిటీ సరిగా లేకపోవడం చాలా బాధాకరమని లాయర్ అల్లూరి హేమంత్ కుమార్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టిడ్కో కాలనీలో బస్ షెల్టర్ ఏర్పాటు చేసి గుడివాడ నుండి మచిలీపట్నం, కాజ బస్సు సర్వీసులను వయా టిడ్కో ఎన్.టి.ఆర్. జగన్ కాలనీల మీదగా మళ్ళించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరడంతో ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. దోకిపర్రు లో వెంకటేశ్వరస్వామి ఆలయం ఇతర ఆలయాల భక్తులకు ఉపయోగకరమన్నారు.

ఆంక్షలు లేకుండా విజయవాడను ఫ్రీ జోన్ చేయాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఒక వైపున ఫ్రీ జోన్ అంటూనే మరోవైపున ఆంక్షలు విధిస్తూ ఇచ్చిన జీవో 8ని అభయాస్సులో పెడుతూ జీవో 13 ఇవ్వడాన్ని ఐఎఫ్‌టియు తరుపున స్వాగతిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి కె.పోలారి తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో కృషి చేసిన రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి,ముఖ్యంగా అసెంబ్లీ లో ప్రస్తావించి సమస్యను వెలుగులోకి తెచ్చిన శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ రావు లకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం అన్నారు. కొత్తగా ఆటోలు ఇవ్వడానికి మేము వ్యతిరేకం కాదు. అయితే నగరంపై ఆధారపడ్డ బయట మండలాల పాత ఆటోలకు అవకాశం లేకుండా చేస్తూ జీవో ఇవ్వడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం అన్నారు. 2015లో జీవో నెంబర్ 20 ద్వారా 5 మండలాల ఆటోలకు నగర ప్రవేశానికి అవకాశం ఇచ్చారు. జి కొండూరు, తోట్లవల్లూరు, పరిటాల తదితర మండలాల అడ్రస్సుతో విజయవాడ నగరవాసులు నగరంలో నడుపుకుంటున్న ఆటోలకు పోలీసు వారు నెంబర్లు కూడా ఇచ్చారు అందుకని పై ఐదు మండలాల ఆటోలతోపాటు పై మూడు మండలాల అడ్రస్సులతో నడుపుకుంటున్న ఆటోలను విజయవాడలోకి మార్చుకునేందుకు అవకాశం ఇస్తూ, ఆపై అదనంగా మరిన్ని ఆటోలు కొనుగోలు చేసే విధంగా విజయవాడను ఆటోలకు ఫ్రీ జోన్ చేస్తూ జీవో విడుదల చేయాలని కోరుతున్నాం అన్నారు.జీవో నెంబర్ 8 స్పష్టంగా షోరూం కంపెనీలకు మాత్రమే అనుకూలంగా ఉన్నది.ఈ జీవో వెనక ట్రాన్స్‌పోర్టు అధికారుల అనుచిత వైఖరి దాగి ఉన్నదని, ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చి పక్కదారి పట్టించి జీవో 8 ని ఇప్పించారని అర్థమవుతుందన్నారు. నిజానికి ప్రతి ఆటో డ్రైవర్ తన ఇంటి నుండి 60 కిలోమీటర్లు తిరిగేందుకు రవాణా చట్టం అనుమతి ఇస్తుండగా జీవోల పేరుతో విజయవాడ లోకి రాకుండా ఆంక్షలు విధించడం అన్యాయం అన్నారు.ఇప్పటికైనా ఆర్టీఓ ఉన్నతాధికారులు ఆటో కార్మికుల ప్రయోజనాలను కాపాడుతూ పై పద్ధతులలో కొత్త జీవోను విడుదల చేయించేందుకు విజయ వాడను పూర్తిగా ఫ్రీ జోన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులు డి.శ్రీనివాసరావు,ముని శంకర్, పి.రాజా, ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : జనసేన పార్టీ విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సుమారు 500 మంది మహిళలను పసుపు కుంకుమతో పాటు చీరలు పంపిణీ చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం వివిధ రంగాలలో నిష్ణాతులైన డాక్టర్ హరిక రెగాని, హై కోర్టు న్యాయవాది కల్పన పారిశుద్ధ్య మహిళా కార్మికులను, వీర మహిళలను ఘనంగా సత్కరించారు. మహిళ మూర్తులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీలో వీర మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్, జనసేన పార్టీ మహిళా కార్పొరేటర్లు ఉమ్మడిశెట్టి రాధిక, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివపార్వతి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతిరెడ్డి అనిత, కృష్ణ పెన్నా రీజియన్ కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి, అంబటి రాజ్యలక్ష్మి మహిళలు పాల్గొన్నారు.

మహిళా ప్రయాణికులకు ఉచిత ఫ్రెష్ కార్డ్

విశాలాంధ్ర-విజయవాడ: మహిళా దినోత్సవం పురస్కరించుకుని ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 7 , 8 తేదీలలో తమ అన్ని మార్గాల్లో ఫ్రెష్‌బస్ లో ప్రయాణించే మహిళలకు ఉచిత ఫ్రెష్ కార్డులను ఫ్రెష్‌బస్ అందజేస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ ఆఫర్ ఫ్రెష్‌బస్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా బుక్ చేసుకునే మహిళలకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. దీని ద్వారా, వారు తమ తదుపరి 10 ట్రిప్పులలో ప్రతిదానికీ రూ. 50 తగ్గింపు పొందగలరు. ఫ్రెష్‌బస్ ఫ్రెష్ కార్డ్ తరచుగా ప్రయాణించేవారికి ప్రతి ప్రయాణంలో పొదుపు అందిస్తుందన్నారు. అందువల్ల, క్రమం తప్పకుండా ప్రయాణించే వ్యక్తులకు తాజా కార్డు మరింత ప్రయోజనకరంగా మారుతుందన్నారు.

డిజిటల్ రంగాల విస్తరణకు వర్క్‌షాప్

విశాలాంధ్ర-విజయవాడ: డిజిటల్ రంగాల విస్తరణకు భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్, చిన్న వ్యాపారాలు చేతివృత్తులవారికి తగిన సాధికారిత అందించటం పట్ల తన నిబద్ధతను మరింతగా వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని నరసరావుపేటలో ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ వర్క్‌షాప్ ఈ ప్రాంతంలోని మహిళా స్వయం సహాయక బృందాలు, వ్యవస్థాపకులు మరియు మహిళా విద్యార్థులలో వ్యవస్థాపకత డిజిటల్ చేరికను పెంపొందించడానికి కీలక వేదికగా పనిచేయడం లక్ష్యంగా పెట్టుకుందనిఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ తెలిపారు. ఫ్లిప్‌కార్ట్ వర్క్‌షాప్‌లో మహిళా వ్యవస్థాపకులు, స్వయం సహాయక బృందాలు మరియు విద్యార్థులు సహా 70 మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నారు.

వినగడప కట్టలేరుపై బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి : లక్ష్మణరావు

విశాలాంధ్ర-గంపలగూడెం : శాసనమండలి సమావేశంలో గంపలగూడెం మండలం వినగడప సమీపంలో కట్టలేరు వద్ద బ్రిడ్జి ధ్వంసం అయి గత 6 సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నూతన బ్రిడ్జిని వెంటనే మంజూరు చేసి నిర్మించాలని ఎమ్మెల్సీ కేఎస్ .లక్ష్మణ రావు కోరారు. గతంలో కూడా ప్రభుత్వానికి శాసన మండలి ద్వారా మూడుసార్లు విన్నవించడం జరిగిందని ప్రభుత్వం ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టలేదని ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్సీ కేఎస్. లక్ష్మణ్ రావు ప్రభుత్వాన్ని కోరారు. లక్ష్మణరావు విజ్ఞప్తి కి స్పందించిన ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధన్ తగు సమాచారంతో దరఖాస్తు చేయాలని తెలియజేశారు.

కాంట్రాక్టు ఇప్పిస్తామని చెప్పి మోసం చేశారు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : కాంట్రాక్టు ఇప్పిస్తామని చెప్పి తన దగ్గర డబ్బులు తీసుకుని జనసేన పార్టీ నాయకులు మోసం చేశారని అన్నమయ్య జిల్లా, కలికిరి మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు చెలిమి అస్లామ్ ఆరోపించారు. శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలికిరికి చెందిన జనసేన పార్టీ నాయకులు దారం హరి,అనిత గత ఏడాది అక్టోబర్ నెలలో అదాని కంపెనీకి చెందిన స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టు ఉంది అని చెప్పి హైదరాబాదులోని టి. సందీప్ వద్దకు తీసుకువెళ్ళి పరిచయం చేసారన్నారు.అపర్ణ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఓనర్ తనకు పీలేరు, మదనపల్లి నియోజకవర్గాలు కాంట్రాక్ట్ ఇస్తానన్నారన్నారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ సమస్య పై దృష్టి సారించి వారికి ఇచ్చిన రూ.6,50,000 డబ్బులు, స్మార్ట్ మీటర్లకు ఖర్చుపెట్టిన రూ.3,50,000 ఇప్పించాలని కోరారు. తనలాగే జనసేనా పార్టీకి చెందిన అనేక మంది మోసపోయారని వారిపై పార్టీకి నష్టం వాటిల్లకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

2000 మంది మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విజయవాడలోని పలు ప్రాంతాల్లో శనివారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కృష్ణలంక, వన్‌టౌన్ చిట్టినగర్ కొండపాంతమైన మల్లికార్జునపేట, విద్యాధరపురం అప్పలస్వామి క్వారీ ప్రాంతం, రామవరప్పాడు పంటకాలువ సరిహద్దు తదితర ప్రాంతాల్లో సుమారు 2000 మంది నిరుపేద మహిళలు చీరలను పంపిణీచేశారు. భోజనం ప్యాకెట్లను కూడా పంపిణీచేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ ఫౌండర్ ట్రస్టీ రాసంశెట్టి నందకిశోర్ మాట్లాడారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో రాణించి ప్రగతిపథంలో నిలవాలని కోరారు. సామాజిక, ఆర్థిక రంగాల్లో పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ట్రస్ట్ ప్రెసిడెంట్ తనూజారాణి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-చల్లపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం చల్లపల్లికి చెందిన స్వచ్ఛంద సంస్థలు, ప్రముఖులు ఘనంగా జరిపారు. చల్లపల్లి లయన్సక్లబ్ ఆధ్వర్యంలో అవనిగడ్డ డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీను ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి ప్రసాద్, కోశాధికారి ముమ్మనేని నాని, పెద్దలు నర్రా సాయిబాబు, ఏఎల్ఆర్ కె.ప్రసాద్, వరదా హరిగోపాల్, కొల్లిపర మధు, వేమూరి మురళీకృష్ణ, ఏపి.చంద్రశేఖరరావు, ఉప్పల సాంబశివరావు, కంఠంనేని సుధాకరరావులు పాల్గొన్నారు. గోదావరి కృష్ణా బ్యాంకు చల్లపల్లి బ్రాంచ్ మేనేజర్ బి. కిషోర్ ఆధ్వర్యంలో బ్యాంకు బృందం డీఎస్పీని ఘనంగా సత్కరించారు.

చల్లపల్లి కస్తూరిబా ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ వరదా హరిగోపాల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరిగింది. ఆసుపత్రి డాక్టర్ సిహెచ్. సుమాచౌదరి, హెడ్నర్స్ మంగతాయారు, నర్స్ ఎల్లమ్మ, ఫార్మసిస్ట్ కళ్యాణి, ఎల్డీసీ శాంతకుమారి, ఓటీ అసిస్టెంట్ శాంతి, జీడీఏ హుస్సేన్బీ, కార్మికురాలు జయలను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఉమామహేష్, డాక్టర్ సుమ, డాక్టర్ రామకృష్ణ తదితరులున్నారు.

మొవ్వడిగ్రీ, పీజీ కళాశాలలోహ్యాండ్ ఫుల్ ఆఫ్ రైస్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాధవి అధ్యక్షతన, కెప్టెన్ ఆర్ వెంకయ్య ఆధ్వర్యంలో శనివారం అధ్యాపకులు ,ఆఫీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ద్వారా "హ్యాండ్ ఫుల్ ఆఫ్ రైస్"(గుప్పెడు బియ్యం") సామాజిక కార్యక్రమం ద్వారా 100 కేజీలు బియ్యాన్ని సేకరించారు. వీటిలో 50 కిలోలు కృష్ణా జిల్లా పరిషత్ సభ్యులు డాక్టర్ వేమూరిపరిశుద్ధ రాజు నిర్వహిస్తున్న లైఫ్ గివర్స్ సంస్థకు, అలాగే చల్లపల్లిలోని సీయోను సేవా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి 50 కేజీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ కేఆర్ మంజుల, నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్ వి కృష్ణారావు, కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ టి.శ్రీకాంత్, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్రితసాయిలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కంచికచర్ల: మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని, విద్యార్థి దశ నుండే లక్ష్యం దిశగా కృషిచేస్తే మంచి ఫలితాలు సాదించవచ్చుని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కె. రామమోహన రావు తెలిపారు. కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సెక్రటరీ రామ మోహన రావు మహిళలు శాస్త్ర , సాంకేతిక రంగాలతో పాటు, ఐఏఎస్, ఐపీఎస్, భారత భద్రతా విభాగంలో సైతం మహిళలు ముందంజలో ఉన్నందుకు అభినందనలు తెలిపారు. కళాశాల ఉమన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థునులకు ఈ సందర్భంగా ఆటల, పాటల పోటీలు, డాన్స్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, పోస్టర్ ప్రెజెంటేషన్స్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం తరుపున నగదు బహుమతులు ప్రశంసా పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శశిధర్ వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): స్పందన సేవా సమితి, స్పందన వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ప్రకాష్ నగరలోని వారి కార్యాలయంలో వద్ద అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలతో యోగా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 20 మంది మహిళలకు లంచ్ బాక్స్లు, 70 మంది మహిళలకు గులాబీ మొక్కలు అందజేశారు. వివిధ రంగాల్లో ఉన్న మహిళలకు 9 మంది మహిళలను ఘనంగా సత్కరించారు. స్పందన సేవా సమితి, స్పందన వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డీ.మురళి, హెల్పింగ్ టు గెదర్ అధ్యక్షురాలు డాక్టర్ నాగమల్లిక, అమృత హస్తం ఫౌండర్ అధ్యక్షులు కరుణ శ్రీ, హెల్పింగ్ ఉమెన్స్ ఫౌండర్ భారతి, సభ్యులు వి.విమల, రాణి, శారద, శ్యామల, అనుపమ, లీగల్ అడ్వజర్, యోగా మాస్టర్ కే.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోసెల్ టెక్సిస్ లిమిటెడ్ లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్యోగాలు

విశాలాంధ్ర- గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ వేదికగా ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ నుంచి 12 మంది, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ నుంచి 11 మంది విద్యార్థులు రూ.3 లక్షల వార్షిక వేతనంతో రోసెల్ టెక్సిస్ లిమిటెడ్, బెంగుళూరుకు ఎంపికయ్యారని, ఈ ఎంపిక ప్రక్రియ ఏఏఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ ఆర్ పాలిటెక్నిక్ గుడ్లవల్లేరులో 6, 7, 8 మార్చి 2025 తేదీల్లో జరగగా, ఇందులో ఆప్టిట్యూడ్ రాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ, మరియు హెచ్ఆర్ ఇంటర్వ్యూ దశలను విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సంస్థ ఆంధ్ర ప్రదేశ్ లో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించిన ఏకైక పాలిటెక్నిక్ కళాశాల ఏఏఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ పాలిటెక్నిక్ కావడం గర్వకారణమని, అదేవిధంగా గత అకడమిక్ ఇయర్ 2023-24లో ఇదే కంపెనీలో 18 మంది విద్యార్థులు ఎంపిక కాగా, ఈ ఏడాది ఈ సంఖ్య 23కి పెరగడం విశేషమని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్. రాజశేఖర్ తెలియజేసారు. అలాగే రోసెల్ టెక్సిస్ లిమిటెడ్ ప్రపంచంలోనే అత్యుత్తమ ఏయిరోస్పేస్ అండ్ డిఫెన్స్ కంపెనీలకు సరఫరాదారు అని, బోయింగ్ సంస్థ నుండి గ్లోబల్ సప్లయర్ అవార్డ్స్ అందుకున్న సంస్థ అని అమెరికా మరియు యూరోప్ మార్కెట్లో తమ సేవలను విస్తరించుకుంటూ ఉందని ఆయన అన్నారు. భారతదేశానికి గర్వకారణమైన ఏయిరోస్పేస్ కంపెనీ లో కేవలం 18 ఏళ్ల వయస్సులోనే మా కళాశాల విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందడం విశేషమని, విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకం మరియు కళాశాల ప్లేస్మెంట్ సెల్ సమర్థత ఈ విజయానికి కారణమని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. రోసెల్ టెక్సిస్ లిమిటెడ్ వంటి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కంపెనీలో విద్యార్థులు ఉద్యోగం పొందడం మా కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. కొలువులు సాధించిన ఇసిఇ, ఈఈఈ విద్యార్థులను, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఎమ్.వినయ్ ను మరియు ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి జి.వి.వి. సత్యనారాయణని, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించిన అధ్యాపకులను యాజమాన్య సభ్యులు చైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వర రావు, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణ రావు, కో - సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ మరియు ప్రిన్సిపాల్ అభినందించారు.

మహిళలను గౌరవించడం మన బాధ్యత

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ధైర్యాన్నిస్తాయి : డిటిసి ఎ మోహన్

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: నిత్యం ఒత్తులతో సతమతమవుతున్న మహిళలు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందుతారని ఉల్లాసంతో పాటు మానసిక ధైర్యాన్ని ఇచ్చే విధంగా క్రీడలు తోడ్పడతాయని డిటిసి ఎ మోహన్ అన్నారు. స్థానిక బందరు రోడ్డు లోని డీటీసీ కార్యాలయంలో శుక్రవారం సాయంకాలంనాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను శాఖ ఉద్యోగినీలతో కేక్ కటింగ్ చేయించి ఆటపాటలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంనకు జిల్లా డీటీసీ ఎ మోహన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లా రవాణా శాఖలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులతో ప్రభుత్వ నర్సింగ్ మహిళ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీదేవి జడ్జిగా వ్యవహరించి ఆటల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా డిటిసి ఎ మోహన్ మాట్లాడుతూ ఒకపక్క కుటుంబంతో మరోపక్క ఉద్యోగంతో అలుపు లేకుండా బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళలు క్రీడలో పాల్గొని మనోధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని పొందే విధంగా ఉండాలన్నారు. నేడు మహిళలు విద్య, రాజకీయాలు, మీడియా, కళలు, సంస్కృతి, సేవా విభాగాలు, విజ్ఞాన, సాంకేతిక రంగాలు వంటి అన్ని రంగాలలో మహిళలు ముందుంటున్నారని దేశ రాజకీయాల్లో కూడా ఉన్నతమైన పదవులను చేపట్టారని, మహిళల్లో ఉన్న ఆత్మ విశ్వాసమే వాళ్ల యొక్క విజయాలకు కారణాలని డిటిసి అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా అవకాశాలు పొందేస్థాయికి రావడం, మహిళల్లో ఉన్న ఆత్మ విశ్వాసమే కారణమని ఆయన పేర్కొన్నారు. మహిళలను గౌరవించేవిధంగా ప్రతిఒక్కరు నడవాలన్నారు. మహిళలను గౌరవించడం అంటే మన దేశ సంస్కృతిని గౌరవించుకోనట్లేనని డిటిసి అన్నారు. రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం రాజుబాబు మాట్లాడుతూ మహిళలు ఇల్లకె పరిమితం కాకుండా నేడు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారన్నారు. ఒకవైపు ఇళ్లను, పిల్లలను కుటుంబానికి చూసుకొంటూ మరొక్క వైపు ఉద్యోగినిగా, అధికారిణిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి మెప్పించడం ఒక స్త్రీ కే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు రాజుబాబు తెలియజేసారు. ఆటల్లో గెలుపొందిన విజేతలకు డిటిసి మోహన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్టీఓ ఆర్ ప్రవీణ్, వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు సత్యనారాయణ, అబ్దుల్ సత్తార్, చంద్రకళ, జి ఉష సుందరి, ,మహిళా ఉద్యోగినిలు భవాని, అరుణ,, దివ్య, భాగ్యం, భావన, సుమ, రమాదేవి, సరస్వతి పాల్గొన్నారు.

వృద్ధుల ఆశ్రమ నిర్వాహకురాలికి సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మతృదేవోభవ వృద్ధుల అశ్రమ నిర్వాహకురాలు దుర్గను డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్ ఘనంగా సత్కరించారు. గిఫ్ట్, మిఠాయిలు అందజేశారు.